# లోకల్ గైడ్

LGTV

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,196 | పేజీలు -12 | శుక్రవారం -15 - మే - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094




## ఉత్తర్‌ప్రదేశ్‌లో గాలివాన బీభత్సం.. 54 మంది మృతి

- ఉత్తరప్రదేశ్‌లో పెను తుపాను సృష్టించిన బీభత్సం
- ఈదురు గాలులు, వర్షానికి 54 మందికి పైగా మృతి
- ప్రయాగ్‌రాజ్‌లో అత్యధికంగా 16 మంది మృత్యువాత
- చెట్లు కూలి, గోడలు పడి పలువురి దుర్మరణం
- కొనసాగుతున్న సహాయక చర్యలు.. మృతుల సంఖ్య పెరిగే అవకాశం

# నీట్ పరీక్ష రద్దుపై రేవంత్ రెడ్డి స్పందన

## పారదర్శకమైన విచారణ జరపాలన్న రేవంత్ రెడ్డి

- ★ పేపర్ లీక్ తో నీట్ పరీక్ష రద్దు
- ★ పోటీ పరీక్షలు విద్యార్థుల జీవితాలను నాశనం చేయకూడదని వ్యాఖ్య
- ★ దేశవ్యాప్తంగా సుమారు 22.79 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఈ అంశంపై కేంద్రం పారదర్శకమైన విచారణ జరపాలి
- ★ పరీక్ష రద్దు నిర్ణయంతో లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు



హైదరాబాద్: నీట్ యూజీ 2026 పరీక్ష రద్దు, పేపర్ లీక్ అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. దేశవ్యాప్తంగా సుమారు 22.79 లక్షల మంది విద్యార్థుల మిగతా.. 2లో

## రిలయన్స్ గ్రూపులో ఆకాశ్ అంబానీకి కీలక పదవి

జియో ప్లాట్‌ఫామ్స్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఆకాశ్ అంబానీ



ఏప్రిల్ 9వ తేదీ నుంచి అందుబాటులోకి నియామకం

రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపిన జియో ప్లాట్‌ఫామ్స్



## ఏపీలో విస్తరణకు ఉబెర్ రెడీ... చంద్రబాబు, లోకేష్‌తో సంస్థ సీఈవో భేటీ

- ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయిన ఉబెర్ గ్లోబల్ సీఈఓ దారా ఖోస్రోషాహి
- విశాఖపట్నంలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను విస్తరించనున్నట్లు వెల్లడి
- భారత్‌లోని కార్యకలాపాలకు ఏపీని టాలెంట్ హబ్‌గా గుర్తించిన ఉబెర్
- అమరావతి క్వాంటం టెక్నాలజీపై ఆసక్తి.. అధునాతన లాజిస్టిక్స్ కోసం వినియోగం
- టెక్నాలజీ, మొబిలిటీ, ఆవిష్కరణలపై మంత్రి లోకేష్‌తోనూ విస్తృత చర్చలు

అమరావతి: ప్రముఖ రైడ్-హెయిలింగ్ సంస్థ ఉబెర్, ఆంధ్రప్రదేశ్‌లో తమ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు ప్రణాళికలు రచిస్తోంది. మిగతా.. 2లో

## ఆ యూనిఫాం కనిపిస్తే ప్రజలకు ధైర్యం ఎన్డీఆర్ఎఫ్‌పై అమిత్ షా ప్రశంసలు



ఎన్డీఆర్ఎఫ్‌కు దక్కిన ప్రతిష్ఠాత్మక 'ప్రెసిడెంట్స్ కలర్' పురస్కారం

ఘజియాబాద్‌లో జరిగిన వేడుకలో పాల్గొన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా

20 ఏళ్లలో 140 కోట్ల మంది ప్రజల నమ్మకాన్ని ఎన్డీఆర్ఎఫ్ గెలుచుకుందని ప్రశంస

## వారానికి ఒక రోజు 'నో వెహికల్ డే' సైకిళ్ల వాడకాన్ని ప్రోత్సహించాలి

### వారంలో ఒక రోజు 'నో వెహికిల్ డే'... ఏపీ క్యాబినెట్ భేటీలో కీలక నిర్ణయం

- ★ "నా దేశం - నా బాధ్యత" పేరుతో ఏపీలో పొదుపు చర్యలు ప్రారంభించిన ప్రభుత్వం
- ★ మంత్రులు, ఎమ్మెల్యేలు కాన్వాయ్‌లు, విదేశీ పర్యటనలు తగ్గించుకోవాలని సీఎం ఆదేశం



అమరావవతి: ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు, ఆర్థిక సంక్షోభాల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. "నా దేశం - నా బాధ్యత" అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా భారీ పొదుపు చర్యలకు శ్రీకారం చుట్టింది. ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మిగతా.. 2లో

## స్త్రీ నిధిలో జరుగుతున్న అక్రమాలపై స్పందించాలి

### మంత్రి సీతక్కకు టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత విజ్ఞప్తి

- స్త్రీనిధిలో అక్రమాలకు కేంద్ర బిందువైన ఎండీపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి
- సంస్థను తన గుప్పెట్లో పెట్టుకోవడానికి ఎక్స్ అఫీషియో ఛైర్మన్ పదవిని కొట్టేయడానికి స్కెచ్ వేశాడని ఆరోపణ




హైదరాబాద్: మంత్రి సీతక్కకు తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక విజ్ఞప్తి చేశారు. ఆమె శాఖలో జరుగుతున్న అక్రమాలపై స్పందించాలని కోరారు. స్త్రీనిధిలో అక్రమాలకు మిగతా.. 2లో

## టెన్షన్ మధ్యే భారత్‌కు వంటగ్యాస్.. హర్మూజ్ జలసంధిని దాటిన రెండు ఎల్‌పీజీ నౌకలు



అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతల నడుమ భారత్‌కు ఇంధన నౌకలు

హర్మూజ్ జలసంధిని విజయవంతంగా దాటిన రెండు వంటగ్యాస్ నౌకలు

ఒక నౌక గుజరాత్‌లోని కాండ్లకు.. మరొకటి మంగళూరుకు ప్రయాణం



## డీఏను 58 శాతం నుంచి 60 శాతానికి పెంచిన విజయ్ సర్కార్

- సీఎం విజయ్ కీలక నిర్ణయం.. తమిళనాడు ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్
- తమిళనాడు ప్రభుత్వ ఉద్యోగులకు కరవు భత్యం పెంపు
- ఈ నిర్ణయంతో 16 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లకు లబ్ధి
- ప్రభుత్వంపై ఏటా రూ.1,230 కోట్ల అదనపు భారం
- 2026 జనవరి 1 నుంచే ఈ పెంపు వర్తింపు

తమిళనాడు: తమిళనాడులోని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ముఖ్యమంత్రి విజయ్ ప్రభుత్వం శుభవార్త అందించింది. మిగతా.. 2లో

# నల్లగొండ, యాదగిరిగుట్ట మధ్య టెంపుల్ కారిడార్

## ఖర్చు తగ్గించుకోవడానికి ఈవీ వాహనాలను ప్రవేశపెట్టాలి

- పట్టణాభివృద్ధికి 'మెగా' నిర్ణయాలు
- ఖమ్మం, వరంగల్, కరీంనగర్‌కు 'ఔటర్ రింగ్ రోడ్డు'
- మెగా గ్రోత్ కారిడార్‌పై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
- భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని పట్టణ కేంద్రంగా అభివృద్ధికి బాటలు వేసేలా కీలక నిర్ణయాలు




హైదరాబాద్: ప్రధాన నగరాలు, పట్టణ ప్రాంతాలను వృద్ధి కేంద్రాలుగా మార్చడంలో భాగంగా మెగా గ్రోత్ కారిడార్ ప్రణాళికపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులతో సమీక్షించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని పట్టణ కేంద్రంగా అభివృద్ధికి బాటలు వేసేలా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఖమ్మం, వరంగల్, కరీంనగర్ కార్పొరేషన్లకు ఔటర్ రింగ్ రోడ్డు మిగతా.. 2లో



## లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ

### రెండేళ్లలో రూ. 84 వేలకోట్లు!

- రాష్ట్ర చరిత్రలోనే అత్యంత వేగవంతమైన విస్తరణ
- తెలంగాణాలో 2016 నుంచి జీవశాస్త్ర రంగం దాదాపు మూడు రెట్లు అభివృద్ధి చెందింది
- తెలంగాణాను సమగ్రమైన ప్రపంచ పర్యావరణ వ్యవస్థగా సుస్థిరం చేస్తున్నాయి

## ఇంధన పొదుపు... కాన్వాయ్ వదిలేసి బైక్ పై ప్రయాణించిన మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్

శాసన మండలికి బైక్‌పై వచ్చిన సీఎం ఫడ్నవీస్

ఇంధన ఆదాపై ప్రధాని మోదీ పిలుపునకు స్పందన

మంత్రుల కాన్వాయ్‌లలో వాహనాల సంఖ్య సగానికి తగ్గింపు

అధికారులు, మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు

పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో ప్రభుత్వ పొదుపు చర్యలు

మహారాష్ట్ర: మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ గురువారం అందరినీ ఆశ్చర్యపరిచారు. ఆయన తన అధికారిక నివాసం నుంచి విధాన్ భవన్‌కు బైక్‌పై ప్రయాణించారు. ఇంధనాన్ని ఆదా చేయాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



పిలుపు మేరకు, ఫడ్నవీస్ ఈ విధంగా తన వంతు సందేశాన్ని ప్రజలకు ఇచ్చారు. శాసనమండలి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యేందుకు, ఫడ్నవీస్ బీజేపీ నేత, మంత్రి ఆశీష్ షెలార్‌తో కలిసి మిగతా.. 2లో

# రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే ఉద్దేశంతో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలను అమలు చేస్తున్నాం.

రామన్నపేటలో 64 మందికి కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ.

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . మే 14 .( లోకల్ గైడ్).రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే ఉద్దేశంతో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా



రామన్నపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో మండలానికి చెందిన 64 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల చెక్కులను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ఒక్కో లబ్ధిదారునికి రూ.1,00,116 .ఆర్థిక సాయం అర్హులైన ప్రతి కుటుంబానికి అందిస్తుంది. ప్రభుత్వ సంక్షేమ పథకాల గడప గడపకు చేరేలా కృషి చేస్తున్నాం" అని పేర్కొన్నారు."ఆడపిల్ల పుట్టిందని తల్లిదండ్రులు బాధపడే పరిస్థితి ఉండకూడదు. పేదింటి ఆడబిడ్డ పెళ్లి భారం కాకూడదనే ఈ పథకం తీసుకొచ్చాం. దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే డబ్బు జమ చేస్తున్నాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పి ఏ సి ఎస్ చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి,ఎంపీడీఓ,తహసీల్దార్, వివిధ గ్రామాలసర్పంచులు,ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,లబ్ధిదారులు, స్థానిక ప్రజలుపాల్గొన్నారు.

# జనాభా గణన గృహ జాబితా సర్వేకు ప్రజలు పూర్తి సహకారం అందించాలి.

స్వీయ గణన చేసిన వారు "హెచ్" అక్షరంతో ప్రారంభమయ్యే 11 అంకెల సంఖ్యను ఎన్యుమరేటర్లకు అందించాలి.

స్వీయ గణన చేయని కుటుంబాలు ఇంటింటికి వచ్చే ఎన్యుమరేటర్లకు పూర్తి వివరాలు ఇవ్వాలి.

మేయర్, జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మే 14 . (లోకల్ గైడ్). నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న జనాభా గణన గృహ జాబితా కార్యక్రమానికి నగర ప్రజలు పూర్తి సహకారం అందించాలని నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి,జిల్లా కలెక్టర్ బడుగుల చంద్రశేఖర్ కోరారు. కార్పొరేషన్ పరిధిలో మొత్తం 349 ఎన్యుమరేషన్ బ్లాకులు ఏర్పాటు చేయగా, వీటి కోసం 349 మంది ఎన్యుమరేటర్లు , 57 మంది సూపర్వైజర్లు నియమించబడినట్లు అధికారులు తెలిపారు. జనాభా గణన కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు స్వీయ గణన , మే 11 నుండి 13 వరకు ఇంటి నంబరింగ్ కార్యక్రమం పూర్తి చేయబడినట్లు తెలిపారు. ప్రస్తుతం మే 14 నుండి జూన్ 9 వరకు ఇంటింటి గృహ జాబితా ఎన్యుమరేషన్ కార్యక్రమం నిర్వహించబడుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం నగర మేయర్, జిల్లా కలెక్టర్ , జిల్లా న్యాయమూర్తి నివాసాలలో గృహ జాబితా ఎన్యుమరేషన్ ప్రక్రియను కమిషనర్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ కృష్ణవేణి, టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఆఫీసర్ రెహమాన్, సంబంధిత ఎన్యుమరేటర్లు సూపర్వైజర్లు నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, నగర ప్రజలు జనాభా గణన ప్రక్రియకు సహకరించి ఇంటింటికి వచ్చే ఎన్యుమరేటర్లకు సరైన వివరాలు అందించాలని కోరారు. స్వీయ గణన పూర్తి చేసిన కుటుంబాలకు "హెచ్" అక్షరంతో ప్రారంభమయ్యే 11 అంకెల గుర్తింపు సంఖ్య లభిస్తుందని, ఆ సంఖ్యను తప్పనిసరిగా ఎన్యుమరేటర్లకు అందించాలని తెలిపారు. స్వీయ గణన సమయంలో ఏవైనా తప్పులు నమోదు అయినట్లయితే, ప్రస్తుతం జరుగుతున్న ఇంటింటి ఎన్యుమరేషన్ సమయంలో వాటిని సరిచేసుకునే అవకాశం ఉందని తెలిపారు.జిల్లా కలెక్టర్ బడుగుల చంద్రశేఖర్ మాట్లాడుతూ, స్వీయ గణన చేయని కుటుంబాలు ఇంటింటికి వచ్చే ఎన్యుమరేటర్లకు పూర్తి వివరాలు అందించాలని సూచించారు.ఎన్యుమరేటర్లు ,సూపర్వైజర్లు ప్రతి ఇంటిని సందర్శించి వివరాలను నమోదు చేసి ఎన్యుమరేషన్ ప్రక్రియను పూర్తి చేస్తారని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలు లేకుండా అధికారులకు సహకరించాలని కోరారు.జనాభా గణన ఆధారంగా భవిష్యత్ ప్రభుత్వ సంక్షేమ, మౌలిక వసతులు మరియు అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికలు రూపొందించబడతాయని అధికారులు తెలిపారు. అందువల్ల ప్రతి కుటుంబం ఖచ్చితమైన సమాచారాన్ని అందించి జనాభా గణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఆలయ అభివృద్ధికి సహకరిస్తా మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత



నారాయణపేట మే 14(లోకల్ గైడ్).:నారాయణపేట గాంధీనగర్ లోని హనుమాన్ మందిరం అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్ అన్నారు.గురువారంగాంధీనగర్ హనుమాన్ మందిరంలో కల్యాణ మండపం నిర్మాణానికి ఆమె భూమి పూజ నిర్వహించా రు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్,మాజీ కౌన్సిలర్ జయశ్రీ విజయ్,బీజేపీ నాయకులు విజయ్ కుమార్ నవలే,గాంధీనగర్ వాసులు సంగనర్సింలు,సత్యనారాయణ చిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువు మట్టి తరలింపు అరికట్టాలి టిప్పర్ లపై కేసులు నమోదు చేయాలి:బిజెపి




నారాయణపేట మే 14:(లోకల్ గైడ్).ధన్వాడ గ్రామ చెరువు నుండి అక్రమంగా ఒండ్రు మట్టి తరలిస్తున్నరాణి వెంటనే అరికట్టాలని టిప్పర్లపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు గురువారం ఎస్సై కి వినతి పత్రం సమర్పి ంచారు.ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు వేణు,రాజేష్ యాదవ్ మాట్లాడు తూధన్వాడ గ్రామ చెరువు నుండి మరికల్ మండల కేంద్రంలోని ఇటుక బట్టీలకు కొంతమంది వ్యక్తులు టిప్పర్ల ద్వారా అక్రమంగా ఒండ్రు మట్టిని తరలిస్తున్నరని అన్నారు. ఈ అక్రమ మట్టి తవ్వకాల వల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగ దంతో పాటు చెరువు పరిర క్షణకు కూడా భంగం కలుగు తోందన్నారు.అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్లను వెంటనే గుర్తించి, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.లేకపోతే ప్రజా సమస్య పరిష్కారం కోసం టిప్పర్లను అడ్డుకొని బిజెపి ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన కార్యక్ర మాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

# నామాజీ వారి పెళ్లిలో డి కే అరుణ సందడి



నారాయణపేట మే 14:(లోకల్ గైడ్).నారాయణపేట ఎస్ ఆర్ గార్డెన్ లో గురువారం జరి గిన బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ సోదరుని మనవడు హరీష్ నామాజీ వివాహ వేడుకల్లో పాలమూరు ఎంపీ డి కే అరుణ సందడి చేశా రు.నూతన వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకల్లో బిజె పి రాష్ట్ర నాయకులు కే.రతంగ్ పాండురెడ్డి,మాజీ జిల్లా అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు,జిల్లా అధ్యక్షు డు సత్య యాదవ్,కాన్సిలర్ కే.ప్రభాకర్,లక్ష్మయ్య తదిత రులు పాల్గొనీ ఆశీర్వదిం చారు.

# రైతు సంక్షేమమే మోడీ సర్కారు లక్ష్యం బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి శ్యామ్



నారాయణపేట మే 14:(లోకల్ గైడ్).రైతు సంక్షేమమే లక్ష్యంగా కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ సర్కార్ పనిచేస్తున్నారని నారాయణపేట జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.నిన్నటి కేంద్ర కేబినెట్ లో మరోసారి పంటలకు మద్దతు ధర పెంచి నిర్భయం తీసుకోవడం హర్షదాయకమని అన్నారు.మద్దతు ధర పెంపుతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.రైతు పండించిన పంట కు లాభదాయకమైన గిట్టుబాటు ధరను అందించడమే కాకుండా రైతు ఆదాయ భద్రతను పటిష్టం చేస్తుందని అన్నారు.దేశ వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు.రైతు సంక్షేమానికి కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని అన్నారు.కేంద్ర ప్రభుత్వానికి ప్రధాని నరేంద్రమోడీ కి కృతజ్ఞతలు తెలిపారు.

# కార్పొరేషన్ చైర్మన్ ను సన్మానించిన మంత్రి శ్రీహరి



నారాయణపేట మే 14:(లోకల్ గైడ్)తెలంగాణ రాష్ట్ర గొర్రెలు మేకలు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన సరిత తిరుపతి యాదవ్ ను రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామిక అభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అభినందించి సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పశు పోషణలో అవగాహన ఉన్న సరితను నియమించిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గొర్రెలు మేకలు పెంపకానికి సంబంధించి ఆ వృత్తి చేసే వారికి ఉపాధి కల్పించే లక్ష్యంతో ముందుకు పోతానన్నారు.వృత్తి కులాలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో కురుమ యాదవ సంఘాల నాయకులు,పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం తనిఖీ చేసిన కలెక్టర్ గిడ్డంగుల వద్ద ఆన్ లోడింగ్ ప్రక్రియ పరిశీలన



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), మే 14 : నిజామాబాదు జిల్లా మోపాల్ మండలం శ్రీరాంనగర్ తండాలో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం తనిఖీ చేశారు. నిజామాబాద్ రూరల్ మండలం శ్రీనగర్ శివారులోని గోడౌన్ ను సైతం కలెక్టర్



సందర్శించారు. ముందుగా కొనుగోలు కేంద్రంను తనిఖీ చేసి, రైతులకు అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. మొక్కజొన్న పంట నాణ్యత, తేమ శాతంను స్వయంగా పరిశీలించిన కలెక్టర్, ఎలక్ట్రానిక్ వేయింగ్ మెషీన్ ద్వారా తూకం సరిగా చేస్తున్నారా లేదా అన్నది గమనించారు. ఇప్పటివరకు ఎన్ని క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలు పూర్తయ్యింది, ఇంకా ఎంత పరిమాణంలో పంట సేకరణ జరగవలసి ఉన్నదని తదితర వివరాలు అడిగి తెలుసుకుని, అధికారులకు పలు సూచనలు చేశారు. రైతులు పంట ఉత్పత్తులు కేంద్రానికి తెచ్చిన వెంటనే నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉంటే వెంటనే తూకం వేయించాలన్నారు. సేకరించిన పంటను వెంట వెంటనే గోడౌన్లకు తరలించాలని ఆదేశించారు. అకాల వర్షాలు కురిస్తే ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉన్నందున త్వరితగతిన మొక్కజొన్న నిల్వలను గోడౌన్లకు తరలించి జాగ్రత్తగా భద్రపరచాలని ఆదేశించారు. అవసరమైన సంఖ్యలో హమాలీలను సమకూర్చుకుని, మొక్కజొన్న రవాణాలో జాప్యానికి తావులేకుండా సరిపడా లారీలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. రైతులకు నిర్దిష్ట గడువు లోపు బిల్లుల చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు ఏ దశలోనూ అసౌకర్యం కలగకుండా చూడటం అధికారుల బాధ్యత అని అన్నారు.అనంతరం శ్రీనగర్ లోని గోడౌన్ ను కలెక్టర్ సందర్శించారు. మొక్కజొన్న నిల్వల ఆన్ లోడింగ్ తీరును, మొక్కజొన్న బస్తాలను భద్రపరుస్తున్న విధానాన్ని పరిశీలించారు. గోడౌన్ లో పూర్తి సామర్థ్యం మేరకు పంటను నిల్వ చేయాలని, పంటకు ఎలాంటి నష్టం కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో నిల్వ ఉన్న స్టాక్ను త్వరితగతిన తరలించేందుకు తగినన్ని లారీలు, ఇతర రవాణా వాహనాలను వెంటనే ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. పూర్తి పారదర్శకంగా, వేగవంతంగా కొనుగోళ్లను పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు, సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ రేఖా నాయక్, ఎంపీడీఓ నరేష్, మార్క్ ఫెడ్ సిబ్బంది భాస్కర్ తదితరులు ఉన్నారు.

# కల్లూరు ఏసీపీ కార్యాలయం ఖమ్మం...




లోకల్ గైడ్' కల్లూరు" ఖమ్మం జిల్లా"దేవాలయాలలో దొంగతనాలు చేసే అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్ దేవాలయాలలో దొంగతనాలు చేసే అంతర్ రాష్ట్ర దొంగల ముఠా ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించ్చినట్లు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం సాయంత్రం కల్లూరు ఎస్సై హరిత తన సిబ్బందితో కల్లూరు శివారులో గల మధిర రోడ్డులో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా అనుమానస్పదంగా కనిపించిన 1) బోలుసు ఏసుబాబు ఏ మానికల ఏసుబాబు ,23 సం,, ఓబులపాలెం గ్రామం మైలవరం మండలం, చీ= జిల్లా =/శీ ఎర్రగుంటపాడు గ్రామం వేంసూర్ మండలం 2) చేవూరి ఆదినారాయణ 30 సం,, =/శీ కోటపాడు గ్రామం చాట్రాయి మండలం, చీ= జిల్లా 3) తుమ్మల మురళి 25 సం,, =/శీ ఎర్రగుంటపాడు గ్రామం వేంసూర్ కు చెందిన ముగ్గురు నిందుతులు రెండు ద్విచక్ర వాహనాలపై వస్తూ కల్లూరు పోలీసు వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నించుండగా, వారిని వెంబడించి పట్టుకొని వారి యొక్క వెలి ముద్రలను మీజణ డివైస్ లో చెక్ చేయగా, వారిలో ఇద్దరి వేలి ముద్రలు డేటా బేస్ లో మ్యాచ్ అయ్యాయని పేర్కొన్నారు.పోలీస్ డేటా బేస్ ప్రకారం ఇద్దరు గతంలో పలు దొంగతనాలు చేసి జైలుకు వెళ్లి వచ్చారని తెలిసిందని, వెంటనే వారిని అదుపులోకి తీసుకొని విచారించగా నిందితులు రాత్రిపూట మోటార్ సైకిళ్ళ పై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సరిహద్దు మండలాల లో తిరుగుతూ దేవాలయాలను రెక్కీ చేసి ఎవరూ లేని సమయంలో వెళ్లి ఆ దేవాలయములోని హుండీలను పగులగొట్టి అందులోని డబ్బులను ఎత్తుకుపోవడం అలాగే దారి వెంట ఉన్న కిరాణా షాపులను పగలగొట్టి అందులోని సరుకులు,డబ్బులను దొంగలిస్తామని ఒప్పుకున్నారన్నారు. గత ఆరు నెలలుగా వీరు కల్లూరు మండలం చెన్నూరు, చిన్న కోరుకొండి, తల్లాడ మండలం లోని వెంకటగిరి, మధిర మండలం లోని మల్లారం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని విస్సనపేట, ఆంజనేయస్వామి దేవాలయాలలో హుండీలను పగులగొట్టి అందులోని సొత్తు ను, అలాగే చెన్నూరు లోని ఒక కిరాణాషాపు లో దొంగతనం, పెనుబల్లి లోని పోస్ట్ ఆఫీస్ లో దొంగతనం చేశారు. నిందుతుల నుండి దొంగతనం చేయడానికి ఉపయోగించిన రెండు మోటార్ సైకిళ్ళు, గడ్డపారను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.చోరీ కేసుల్లో నిందుతులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన డి హరిత ఎస్సై కల్లూరు, హెడ్ కానిస్టేబుల్లు నాగేంద్ర బాబు, సత్యనారాయణ, నరసింహారావు, కల్లూరు పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఏసీపీ అభినందించారు .

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం... రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి



(లోకల్ గైడ్ ) ఎదులాపురం ' ఖమ్మం జిల్లా'జూన్ 2 నుంచి రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రారంభంధరణి, సాదా బైనామా సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కరిస్తాంఏదులాపురం మున్సిపాలిటీలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటిలిఏదులాపురం ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి గురువారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదాలతో ప్రజా ప్రభుత్వం మూడో సంవత్సరంలోకి అడుగుపెట్టిందని తెలిపారు. పేద ప్రజలకు అండగా నిలవడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతులు, మహిళలు, నిరుద్యోగ యువత సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజుల్లోనే అధికారులను ప్రజల వద్దకు పంపించి సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కార చర్యలు చేపట్టామని తెలిపారు. రెండేళ్ల పాలన అనంతరం మళ్లీ ప్రజల వద్దకే అధికారులను పంపిస్తూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు.పాలేరు నియోజకవర్గంలో ప్రతి మండలాన్ని మూడు క్లస్టర్లుగా, మున్సిపాలిటీని రెండు క్లస్టర్లుగా విభజించి ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటివరకు 11 క్లస్టర్ల కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. ప్రతి దరఖాస్తుపై అధికారులకు పూర్తి జవాబుదారీతనం ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. కొన్ని సమస్యలను ఇక్కడికక్కడే పరిష్కరిస్తామని, మరికొన్ని సమస్యలకు కొంత సమయం పట్టవచ్చని తెలిపారు. అయితే ప్రతి అర్హత గల దరఖాస్తును నిబంధనల ప్రకారం మూడు నెలల్లోగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకున్నామని అన్నారు.ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ, పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందించేందుకు



యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తున్నామని తెలిపారు. గురుకుల పాఠశాలల్లో డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మొటిక్ ఛార్జీలను 200 శాతం పెంచామని చెప్పారు.రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తూ, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు 500 బోనస్ కూడా అందిస్తున్నామని పేర్కొన్నారు. రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వమిదేనని స్పష్టం చేశారు.గత పదేళ్లలో పేదలకు ఇళ్లు ఇవ్వలేదని, అయితే తమ ప్రభుత్వం తొలి దశలోనే లక్షలాది ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని తెలిపారు. ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేస్తున్నామని చెప్పారు. జూన్ 2 నుంచి రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రారంభమవుతుందని, అనంతరం మూడవ, నాల్గవ విడత ఇళ్లను కూడా మంజూరు చేస్తామని వెల్లడించారు. ప్రతి అర్హులైన కుటుంబానికి ఇంటి నిర్మాణానికి 5 లక్షల సహాయం రాజకీయాలకు అతీతంగా అందిస్తామని స్పష్టం చేశారు.ప్రజాదర్బార్ కార్యక్రమాల్లో ఎక్కువగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు వస్తున్నాయని, గత ప్రభుత్వం ఇళ్లు నిర్మించకపోవడమే దీనికి కారణమని పేర్కొన్నారు. ప్రభుత్వం నిధులను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తుండటంతో ప్రజల్లో విశ్వాసం పెరిగిందన్నారు.ధరణి కారణంగా ఏర్పడిన భూ సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కరిస్తున్నామని తెలిపారు. సాదా బైనామా దరఖాస్తులను కూడా ప్రభుత్వం అర్హత ప్రకారం పరిష్కరిస్తుందని చెప్పారు. త్వరలో పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా భూ సమస్యలను పరిష్కరిస్తామని వెల్లడించారు.నిరుద్యోగ యువతకు తొలి ఏడాదిలోనే 70 వేలకు పైగా ఉద్యోగాలు కల్పించామని మంత్రి తెలిపారు. పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి ఎలాంటి లీకులు లేకుండా ప్రతిభావంతులైన అభ్యర్థులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో నిరుద్యోగ యువతకు మరిన్ని శుభవార్తలు అందిస్తామని తెలిపారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఏదులాపురం మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం మున్సిపాలిటీ పరిధిలో తొలి ప్రజాదర్బార్ కార్యక్రమమని తెలిపారు. ఇప్పటివరకు గ్రామాల వారీగా క్లస్టర్ స్థాయిలో ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహించామని, ఆ కార్యక్రమాల ద్వారా సుమారు 16 వేల దరఖాస్తులు స్వీకరించినట్లు వెల్లడించారు.మంత్రి ఆదేశాల మేరకు ప్రతి దరఖాస్తును అత్యంత ప్రాధాన్యంతో పరిశీలిస్తున్నామని, నిబంధనలు, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు జయలక్ష్మి, మమత మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం వచ్చాక తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైందని, ప్రస్తుతం సొంత ఇంట్లో ఆనందంగా జీవిస్తున్నామని తెలిపారు. అలాగే అర్హులైన పేద కుటుంబాలకు రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం వంటి పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. ఈ పథకాల ద్వారా ప్రతి నెల సుమారు 4 వేల రూపాయల వరకు ఆదా అవుతోందని వారు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ అనిత, వైస్ చైర్మన్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, మునిసిపల్ కమీషనర్, జిల్లా అధికారులు, వార్డ్ మెంబర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

## గ్రంథాలయాల అభివృద్ధిపై కలెక్టర్‌తో చర్చలు..
## గ్రూప్-1లో మెరిసిన యువ డీఎస్పీలకు అభినందనలు



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్) మే 14: సిద్ధిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దరిపల్లి చంద్రం గురువారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కే.హైమావతిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధి, పాఠకులకు మెరుగైన సౌకర్యాల కల్పన, విద్యార్థులకు ఉపయోగపడే విధంగా గ్రంథాలయాలను ఆధునీకరించడంపై వారు చర్చించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన దరిపల్లి చంద్రంను జిల్లా కలెక్టర్ అభినందిస్తూ, గ్రంథాలయాల పురోభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అదేవిధంగా గ్రూప్-1లో విజయం సాధించి ప్రస్తుతం డీఎస్పీలుగా శిక్షణ పొందుతున్న సిద్ధిపేట జిల్లాకు చెందిన ముగ్గురు యువకులు గురువారం జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకేను అందించారు. చిన్నకోడూరు మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన నరిగే స్వామి, సిద్ధిపేట పట్టణానికి చెందిన అఖిల్, మనీష్ గ్రూప్-1 ఫలితాల్లో డీఎస్పీ పోస్టులకు ఎంపికై ప్రస్తుతం శిక్షణ పొందుతున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారితో కాసేపు ముచ్చటిస్తూ, గ్రామీణ మరియు పట్టణ నేపథ్యాల నుంచి వచ్చి అత్యున్నతమైన పోలీస్ అధికారి పోస్టులకు ఎంపిక కావడం అభినందనీయమని పేర్కొన్నారు. మీరు సాధించిన విజయం జిల్లాలోని నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, విధుల్లో చేరిన తర్వాత ప్రజలకు నిబద్ధతతో సేవలందించాలని సూచించారు. తమ సొంత జిల్లా కలెక్టర్‌ను కలవడం పట్ల ముగ్గురు యువ అధికారులు సంతోషం వ్యక్తం చేస్తూ, శిక్షణ పూర్తి అనంతరం బాధ్యతాయుతమైన అధికారులుగా ప్రజాసేవకు అంకితమవుతామని తెలిపారు. జిల్లా పౌర సంబంధాల అధికారి, సిద్ధిపేట జిల్లా వారిచే జారీ చేయనైనది.

## ఖమ్మం రూరల్ మనం దినపత్రిక
## రూరల్ రిపోర్టర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు "



లోకల్ గైడ్" ఖమ్మం":ఈ వేడుకల సందర్భంగా పొంగులేటి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తంబూరి దయాకర్ రెడ్డి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఖమ్మం రూరల్ ఏదులపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు తోట వీరభద్రం, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్, నూకల రామ్మోహన్ రెడ్డి, తోట చిన్న వెంకట రెడ్డి, గునిగంటి సురేష్, సంగయ్య, బిక్షం తదితరులు పాల్గొన్నారు

## పౌర ఫిర్యాదుల పరిష్కారంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి

"ప్రతిరోజు ఒక వార్డు" కార్యక్రమంపై కమిషనర్ ప్రత్యేక ఆదేశాలు





సైబరాబాద్, మే 14 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కార్యాలయంలో జోనల్ కమిషనర్లు, విభాగాధిపతులు, డెప్యూటీ కమిషనర్లు, ఇంజనీరింగ్ అధికారులతో సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరంలో జరుగుతున్న పౌర పనులు, ఫిర్యాదుల పరిష్కారం, పారిశుధ్యం, టౌన్ ప్లానింగ్, ప్రత్యేక ప్రాజెక్టుల పురోగతిపై కమిషనర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఫిర్యాదులను కేవలం మూసివేయకుండా, నాణ్యమైన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. అసంబద్ధమైన ఫోటోలు, స్పష్టతలేని వ్యాఖ్యలతో ఫిర్యాదులను ముగించవద్దని హెచ్చరించారు. జోనల్ కమిషనర్లు, విభాగాధిపతులు క్రమం తప్పకుండా ఫిర్యాదుల పరిష్కార విధానాన్ని పర్యవేక్షించాలని సూచించారు."ప్రతిరోజు ఒక వార్డు" కార్యక్రమంలో గుర్తించిన సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించాలని, తదుపరి పర్యటనకు ముందే ఎక్కువ సమస్యలు పూర్తి చేయాలని ఆదేశించారు. టౌన్ ప్లానింగ్ విభాగానికి బిల్డ్ నౌ, ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, ఆక్రమణల తొలగింపులో పోలీస్ శాఖతో సమన్వయం పెంచాలని సూచించారు. ఇంజనీరింగ్, ప్రత్యేక ప్రాజెక్టుల విభాగాలకు ఫ్లైఓవర్లు, జంక్షన్ల అభివృద్ధి, వాటర్ లాగింగ్ ప్రాంతాలలో పనులు వేగవంతం చేయాలని తెలిపారు. పారిశుధ్య విభాగానికి జీవిపి పాయింట్ల నిర్మూలన, "నో బిన్ - నో ట్రేడ్" నిబంధనల అమలు, మెట్రో స్టేషన్ లు, ఓఆర్ఆర్ పరిసరాలలో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే దోమల నివారణ కోసం ఫాగింగ్, స్ప్రేయింగ్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు.

## "ప్రతిరోజు ఒక వార్డు"
## కార్యక్రమంలో చందానగర్‌లో కమిషనర్ తనిఖీ

-పారిశుధ్యం, డ్రైనేజీ, ఆక్రమణలపై అధికారులకు కీలక ఆదేశాలు






సైబరాబాద్, మే 14 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): "ప్రతిరోజు ఒక వార్డు" కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసి) కమిషనర్ శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని మియాపూర్ సర్కిల్ చందానగర్ వార్డులో క్షేత్రస్థాయి తనిఖీ నిర్వహించారు. చందానగర్ పీజేఆర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, జోనల్ కమిషనర్, డెప్యూటీ కమిషనర్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ స్థానిక పౌరులతో మాట్లాడి ఇంజనీరింగ్, పారిశుధ్యం, టౌన్ ప్లానింగ్, పార్కులు, ప్రజారోగ్యం, క్రీడా మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలను సమీక్షించారు. పీజేఆర్ స్టేడియం డ్రైనేజీ కాలువ పునర్నిర్మాణం, బాడ్మింటన్ కోర్టు రూఫ్ లీకేజీ, నీటి నిల్వ సమస్యలు పరిష్కరించాలని స్థానికులు కోరారు. హుడా కాలనీ ఫేజ్-2లో ఆక్రమణలు తొలగించాలని, ఎన్ హెచ్-65 నుంచి పీజేఆర్ స్టేడియం లేన్ వరకు ఉన్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని విన్నవించారు. అలాగే బతుకమ్మ కుంట భూమి సంరక్షణ, పార్కుల అభివృద్ధి, సాట్ వాహనాల ద్వారా క్రమబద్ధమైన చెత్త సేకరణ, ఫాగింగ్ నిర్వహించాలని కోరారు. పీజేఆర్ స్టేడియంలో ఇండోర్ స్పోర్ట్స్ ఫెసిలిటీస్ సమయాలు మార్చాలని, అథ్లెటిక్స్ కోసం ఇసుక గుంతలు, అదనపు టేబుల్ టెన్నిస్ టేబుళ్లు ఏర్పాటు చేయాలని క్రీడాకారులు విజ్ఞప్తి చేశారు. రెడ్ మార్క్ ఎంట్రీలు, బఫర్ జోన్ క్లియరెన్స్ సమస్యలను కూడా కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత అధికారులకు కమిషనర్ ఆదేశాలు జారీ చేస్తూ..పారిశుధ్యం, వ్యర్థాల సేకరణ, పెండింగ్ ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. తదుపరి పర్యటన నాటికి క్షేత్రస్థాయిలో స్పష్టమైన మార్పు కనిపించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## బడిబాటతో బొప్పాపూర్‌లో విద్యా చైతన్యం..
## ప్రభుత్వ పాఠశాలకు డిజిటల్ క్లాస్‌రూమ్స్ ఏర్పాటు




దుబ్బాక (లోకల్ గైడ్) మే 14: బొప్పాపూర్ గ్రామంలోని ఎంపీయూపీఎస్ బొప్పాపూర్ పాఠశాల ఆధ్వర్యంలో గురువారం "బడిబాట" కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రతి చిన్నారి విద్యను అభ్యసించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, ఉచిత పుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు."ప్రతి పిల్లవాడు బడికి -- ప్రతి ఇంట్లో విద్య వెలుగు" అనే నినాదంతో గ్రామంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించి విద్య ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీయూపీఎస్ బొప్పాపూర్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు రాధిక,



సంగీత, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ భాను ప్రసాద్ మాధవనేని మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బొప్పాపూర్ ప్రభుత్వ పాఠశాలను మరింత అభివృద్ధి పరుస్తామని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంనుంచి పాఠశాలలో డిజిటల్ క్లాస్‌రూమ్స్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. గ్రామంలోని ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు.

## రైతులు పండించిన ప్రతి గింజ ధాన్యాన్ని
# మద్దతు ధరతో కొనుగోలు చేస్తాం...

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



లోకల్ గైడ్' కూసుమంచి " ఖమ్మం జిల్లాధాన్యం కొనుగోళ్ల కోసం ప్రభుత్వం 22 వేల కోట్లుహమాలీలు, రవాణా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలుకూసుమంచి మండలం పాలేరు గ్రామంలో ఏర్పాటు చేసిన సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి పరిశీలించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపాలేరు, రైతులు పండించిన ప్రతి గింజ ధాన్యాన్ని కనీస మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ - సెర్ప్ ద్వారా శ్రీ లక్ష్మి గ్రామ సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో రైతుల నుంచి ధాన్యం సేకరణ, తూకం, నాణ్యత ప్రమాణాలు, నిల్వ ఏర్పాట్లు తదితర అంశాలను మంత్రులు పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వేగవంతంగా ధాన్యం కొనుగోళ్లు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ల విషయంలో పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులు పండించిన చివరి గింజ వరకూ మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు.ధాన్యం కొనుగోళ్ల కోసం ప్రభుత్వం 22 వేల కోట్లతో ఈ సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 82 నుంచి 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు.ప్రస్తుతం హమాలీలు, లారీ వాహనాల కొరత వంటి సమస్యలు ఉన్నాయని మంత్రి తెలిపారు. సాధారణంగా బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుంచి హమాలీలు వస్తారని, ఇటీవల పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు, బీహార్‌లో వ్యవసాయ సీజన్ పొడిగింపు కారణంగా హమాలీల కొరత తీవ్రంగా ఉందన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం ఆ సమస్య పరిష్కారానికి అత్యవసర చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు.రవాణా సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని మంత్రి తెలిపారు. వచ్చే 15 రోజుల పాటు లారీలు, డీసీఎంలను ఇతర అవసరాలకు కాకుండా ధాన్యం రవాణాకే వినియోగించా లని నిర్ణయించామని చెప్పారు. ధాన్యం రవాణాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మంత్రులు జిల్లాల వారీగా పర్యటిస్తూ కొనుగోళ్ల ప్రక్రియను సమీక్షిస్తున్నారని, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, డిఆర్డిఓ శ్రీరామ్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీం, ఇంచార్జ్ డిఎం సివిల్ సప్లై సునీల్ రెడ్డి, డిసిఓ గంగాధర్, సెంటర్ ఇంచార్జ్ రేణుక, ఏఈఓ, సంబంధిత అధికారులు, రైతులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జనగణన-2027 ఇంటింటి సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్

-వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు







రంగారెడ్డి జిల్లా, మే 14 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలంలో గురువారం జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి జనగణన-2027 ఇంటింటి సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటిని సందర్శించి కుటుంబ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, డిజిటల్ ఎంట్రీలను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సర్వేలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా నిర్వహించి ప్రజలకు జనగణన ప్రాధాన్యతను వివరించాలని తెలిపారు. అనంతరం మండలంలోని వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగవంతంగా కొనుగోళ్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. లోడింగ్, లిఫ్టింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేసి ధాన్యాన్ని మిల్లులకు తరలించే చర్యలు చేపట్టాలని సూచించారు. తేమ శాతం, నాణ్యత ప్రమాణాల పరిశీలనలో పారదర్శకత పాటించాలని, కొనుగోలు కేంద్రాలలో గన్ని బ్యాగులు, టార్పలిన్‌లు, అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమాలశ్రీశీ కందుకూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, తహసీల్దార్, ఎంపీడీఓ, మార్క్‌ఫెడ్ అధికారి, మండల వ్యవసాయ అధికారి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై కుల దూషణ ఘటన..
## వెంటనే స్పందించిన పోలీసులకు దళిత సంఘాల కృతజ్ఞతలు



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) మే 14: పోతరెడ్డిపేట్ గ్రామంలో దళితులపై జరిగిన కుల దూషణ ఘటనకు సంబంధించి పోలీసులు వేగంగా స్పందించి సమస్యను పరిష్కరించడంతో దళిత సంఘాలు పోలీసు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 12న గ్రామానికి చెందిన బండి మురళీ గౌడ్, నర్సా గౌడ్‌లు దళితులపై కుల వివక్షతో అవమానకర వ్యాఖ్యలు చేశారని దళిత సంఘాలు ఆరోపించాయి. జీవనోపాధి కోసం ఎడ్లబండిపై కూలి పని చేసుకుంటూ జీవిస్తున్న తమపై కులం పేరుతో అవహేళన చేయడం బాధాకరమని వారు పేర్కొన్నారు.ఈ ఘటనపై దళిత సంఘాలు పోలీసులను ఆశ్రయించగా, వెంటనే స్పందించిన పోలీసులు ఇరు వర్గాలతో మాట్లాడి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా న్యాయం చేసిన పోలీసు అధికారులకు దళిత సంఘాల నాయకులు ధన్యవాదాలు తెలియజేస్తూ "జై భీమ్" నినాదాలతో తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## రైతులు పండించిన ప్రతి గింజ ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేస్తాం...
## రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ధాన్యం కొనుగోళ్ల కోసం ప్రభుత్వం 22 వేల కోట్లు

హమాలీలు, రవాణా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో ఏర్పాటు చేసిన సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి పరిశీలించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



పాలేరు, మే-14:లోకల్ గైడ్ :రైతులు పండించిన ప్రతి గింజ ధాన్యాన్ని కనీస మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ - సెర్ప్ ద్వారా శ్రీ లక్ష్మి గ్రామ సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో రైతుల నుంచి ధాన్యం సేకరణ, తూకం, నాణ్యత ప్రమాణాలు, నిల్వ ఏర్పాట్లు తదితర అంశాలను మంత్రులు పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వేగవంతంగా ధాన్యం కొనుగోళ్లు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ల విషయంలో పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులు పండించిన చివరి గింజ వరకూ మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు.ధాన్యం కొనుగోళ్ల కోసం ప్రభుత్వం 22 వేల కోట్లతో ఈ సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 82 నుంచి 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు.ప్రస్తుతం హమాలీలు, లారీ వాహనాల కొరత వంటి సమస్యలు ఉన్నాయని మంత్రి తెలిపారు. సాధారణంగా బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుంచి హమాలీలు వస్తారని, ఇటీవల పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు, బీహార్‌లో వ్యవసాయ సీజన్ పొడిగింపు కారణంగా హమాలీల కొరత తీవ్రంగా ఉందన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం ఆ సమస్య పరిష్కారానికి అత్యవసర చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు.రవాణా సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని మంత్రి తెలిపారు. వచ్చే 15 రోజుల పాటు లారీలు, డీసీఎంలను ఇతర అవసరాలకు కాకుండా ధాన్యం రవాణాకే వినియోగించా లని నిర్ణయించామని చెప్పారు. ధాన్యం రవాణాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మంత్రులు జిల్లాల వారీగా పర్యటిస్తూ కొనుగోళ్ల ప్రక్రియను సమీక్షిస్తున్నారని, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, డిఆర్డిఓ శ్రీరామ్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీం, ఇంచార్జ్ డిఎం సివిల్ సప్లై సునీల్ రెడ్డి, డిసిఓ గంగాధర్, సెంటర్ ఇంచార్జ్ రేణుక, ఏఈఓ, సంబంధిత అధికారులు, రైతులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జూన్‌లో వనజీవి రామయ్య స్మారక వనానికి శంకుస్థాపన

- మంత్రి పొంగులేటి హామీ... కలెక్టర్‌కు ఆదేశాలు

ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం : పర్యావరణ పరిరక్షణే శ్వాసగా, కోటి మొక్కలే ప్రాణంగా జీవించిన పద్మశ్రీ వనజీవి రామయ్య జ్ఞాపకార్థం వచ్చే నెల జూన్ లో స్మారక వనానికి అంకురార్పణ చేయనున్నట్లు తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. గురువారం ఏదులాపురం మున్సిపాలిటీ సత్యనారాయణపురం క్లస్టర్ పరిధిలో నిర్వహించిన 'ప్రజాదర్బార్'లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామయ్య సతీమణి జానమ్మ మంత్రిని కలిసి తమ గోడు వెళ్లబోసుకోగా ఆయన సానుకూలంగా స్పందించారు. రామయ్య సేవలను స్మరించుకుంటూ జూన్‌లో స్మారక చిహ్నానికి శంకుస్థాపన చేస్తామని, జానమ్మకు ప్రభుత్వ పింఛను అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు. స్మారకం కోసం తక్షణమే స్థలాన్ని సేకరించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. 'వృక్షోరక్షితి రక్షిత:' అనే నినాదాన్ని తన జీవితాంతం ఆచరించిన రామయ్య సేవలు చిరస్మరణీయమని, వారిని గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మంత్రి పేర్కొన్నారు.

# నిపుణులుగా ఎదిగి వృత్తిలో రాణించాలి

-గీతం-ఎంఐటీ డబ్ల్యూపీయూ జాతీయ విద్యా ఇమ్మర్షన్ కార్యక్రమం ముగింపు





హైదరాబాద్, మే 14 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఎంపిక చేసుకున్న రంగంలో నిపుణులుగా ఎదిగి, ఆయా వృత్తులలో మేటివారిగా రాణించాలని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్‌లోని టెలివిజన్ ప్రసార కోర్సులు, ప్రయోగాత్మక యానిమేషన్, మీడియా నిర్వహణ పద్ధతులు విభాగాధిపతి ప్రొఫెసర్ సంజీవ్ కుమార్ విద్యార్థులకు సూచించారు. పూణేలోని ఎంఐటీ డబ్ల్యూపీయూ విశ్వవిద్యాలయ సహకారంతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌లో నిర్వహించిన రెండు వారాల 'జాతీయ విద్యా ఇమ్మర్షన్ కార్యక్రమం' గురువారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమంలో డాక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం విద్యాపరమైన వినిమయంతో పాటు విద్యార్థులలో జిజ్ఞాస, సహకారం, పరస్పర సంభాషణ స్ఫూర్తిని పెంపొందించిందన్నారు. నూతన ఆవిష్కరణలు, అర్థవంతమైన విద్యా భాగస్వామ్యాలకు ఈ కార్యక్రమం వేదికగా నిలిచిందని తెలిపారు. ఎంఐటీ-డబ్ల్యూపీయూ ప్రోగ్రామ్ డైరెక్టర్ డాక్టర్ అను నాయర్ మాట్లాడుతూ, 71 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో గీతంతో మరిన్ని సంయుక్త కార్యక్రమాలు చేపట్టాలని ఆశాభావం వ్యక్తం చేశారు. మే 1 నుంచి 14 వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో సమకాలీన మీడియా పద్ధతులు, కమ్యూనికేషన్ వ్యూహాలు, డిజిటల్ స్టోరీటెల్లింగ్, పరిశ్రమ ఆధారిత శిక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. నిపుణుల ఉపన్యాసాలు, కార్యశాలలు, ఆచరణాత్మక అభ్యాస అనుభవాల ద్వారా విద్యా జ్ఞానం, మీడియా పరిశ్రమ అవసరాల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేలా కార్యక్రమం సాగింది. ప్రయోగాత్మక యానిమేషన్, మోషన్ గ్రాఫిక్స్, ఆడియో ప్రొడక్షన్-సౌండ్ డిజైన్ కార్యశాలలు, పీసీఆర్ గదిలో ప్రాజెక్టుల రూపకల్పన విద్యార్థులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు రూపొందించిన రెండు లఘు వీడియోలను ప్రదర్శించారు. అనంతరం గ్రూప్ ఫోటోతో కార్యక్రమం ముగిసింది.

## ఇందిరమ్మ రాజ్యం లో ప్రజలందరికీ మేలు జరుగుతుంది

-ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం జరగాలి

-పార్టీ జెండా మోసిన వారిని నాయకత్వం గుర్తిస్తుంది

-కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు రామ్మూర్తి నాయక్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మే 14 : ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతోందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు రామ్మూర్తి అన్నారు. ఖమ్మం డీసీసీ కార్యాలయంలో గురువారం జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు రామ్మూర్తి ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై పార్టీ కార్యకర్త లు క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం చేయాలని చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేని పనులు కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తుందని, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుకున్న వారంతా సంతోషంగా ఉన్నారని తెలిపారు. గత పాలకులు విస్మరించిన పేదింటికలను ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రభుత్వం తీరుస్తున్నధని, మొదటి విడత మంజూరైన ఇళ్లన్నీ గృహప్రవేశాలకు సిద్ధమవుతున్నాయని పేదలు కట్టుకున్న ఆ ఇళ్లను చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. రెండో విడత కూడా మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుందని, అర్హులైన పేదలందరికీ దశలవారీ గా ఇందిరమ్మ ఇళ్ళను ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. రైతులు పండించిన పంటలు అమ్ముకోవడానికి రైతులు ఎక్కడా ఇబ్బంది పడకూడదని ముఖ్యమంత్రి, మంత్రివర్గం ప్రత్యేకంగా సమీక్షలు నిర్వహించి రైతులకు మేలుచేసే కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అన్ని అద్భుత ఫలితాలను ఇస్తున్నాయని, మహిళలకు ఉచిత బస్సు పథకంతో పాటు స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలను మంజూరు చేస్తూ మహిళలు ఆర్థికంగా బలపడేందుకు ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు.అర్హులైన వారందరికి రేషన్ కార్డులను మంజూరు చెయ్యడంతో పాటు వారందరికి సన్నబియ్యం తో కడుపు నింపే కార్యక్రమం మంచి ఫలితాలను ఇస్తుందాన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన ప్రతీ కార్యకర్తను పార్టీ నాయకత్వం గుర్తిస్తుంది అనీ తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీ కార్యక్రమాలను కూడా కార్యకర్తలు, నాయకులు గ్రామాల్లో చేపట్టాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బి జే పీ ప్రభుత్వం అసమర్ధ విధానంతో నీట్ పరీక్షను రద్దు చెయ్యడం వల్ల విద్యార్థులు ఎంతగానో నష్టపోయినారు అనీ ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ రద్దు చేసి విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురి చేసిన కేంద్ర ప్రభుత్వ విధానాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దౌల్తాబాద్ (లోకల్ గైడ్) మే 14: దౌల్తాబాద్ మండల కేంద్ర పరిధిలోని వీఆర్ఆర్ గార్డెన్స్‌లో జరిగిన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాజిరెడ్డి కుమార్తె వివాహ వేడుకకు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం ఆనందంగా, సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.వివాహ వేడుకలో పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, పాత్రికేయులు, కుటుంబ సభ్యులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

-ఇన్చార్జి ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్ , మే 14 : మండలంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను లబ్ధిదారులతో వేగవంతం చేయించాలని ఇన్చార్జి ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్ సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. మండల వ్యాప్తంగా మొదటి విడతగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులలో మరింత వేగంతో పెంచేలా చూడాల్సిన బాధ్యత కార్యదర్శులపై ఉందన్నారు. వచ్చే జూన్ 2 నుంచి మరో విడత ఇంద్రమ్మ ఇల్లు మంజూరయ్యే అవకాశం ఉండటం వల్ల, ప్రస్తుతం మంజూరై ఇళ్ల నిర్మాణం పనులను మరింత వేగవంతంగా జరిగేలా చూడాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో ఈజిఎస్ ఏపీవో కోటేశ్వరరావు, హౌసింగ్ ఏఈలు నాగేంద్ర, స్వప్న, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అవసరాలకే చెరువు మట్టిని వినియోగించాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

రేపటి నుంచి సంబంధిత తహసీల్దార్‌కు రైతులు దరఖాస్తు చేసుకోవాలి

రైతులకు ఉచితంగా సారవంతమైన చెరువు మట్టి అందజేత

చెరువు మట్టిని ఇతర అవసరాలకు మళ్లిస్తే కఠిన చర్యలు



పెద్దపల్లి, మే-14:(లైకల్ గైడ్ )వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని చెరువులలోని సారవంతమైన చెరువు మట్టిని తమ వ్యవసాయ భూములకు తరలించేందుకు ఆసక్తి గల రైతులు రేపటి నుంచి సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.నీరు లేని చెరువుల నుంచి చెరువు మట్టిని వ్యవసాయ భూములకు తరలించుకోవడానికి అనుమతులు మంజూరు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. దరఖాస్తులో రైతు వివరాలు, భూమి విస్తీర్ణం, పీపీబీ వివరాలు, రవాణా వాహనం వివరాలు, వాహన నంబర్ తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు.సంబంధిత తహసీల్దార్ దరఖాస్తులను పరిశీలించి అనుమతులు జారీ చేస్తారని, అనంతరం రైతులు చెరువుల నుంచి చెరువు మట్టిని తరలించుకోవచ్చని కలెక్టర్ వివరించారు.రైతులకు ఈ సారవంతమైన చెరువు మట్టిని పూర్తిగా ఉచితంగా అందజేస్తున్నామని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ చెరువు మట్టిని కేవలం వ్యవసాయ అవసరాలకే వినియోగించాలని స్పష్టం చేశారు.చెరువు మట్టిని ఇతర అవసరాలకు మళ్లించినట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారి వాహనాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు భారీ జరిమానాలు విధించి, కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం...

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

జూన్ 2 నుంచి రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రారంభం

ధరణి, సాదా బైనామా సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కరిస్తాం

ఏదులాపురం మున్సిపాలిటీలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి






ఏదులాపురం మే-14:లోకల్ గైడ్ :ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి గురువారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదాలతో ప్రజా ప్రభుత్వం మూడో సంవత్సరంలోకి అడుగుపెట్టిందని తెలిపారు. పేద ప్రజలకు అండగా నిలవడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతులు, మహిళలు, నిరుద్యోగ యువత సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజుల్లోనే అధికారులను ప్రజల వద్దకు పంపించి సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కార చర్యలు చేపట్టామని తెలిపారు. రెండేళ్ల పాలన అనంతరం మళ్లీ ప్రజల వద్దకే అధికారులను పంపిస్తూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు.పాలేరు నియోజకవర్గంలో ప్రతి మండలాన్ని మూడు క్లస్టర్లుగా, మున్సిపాలిటీని రెండు క్లస్టర్లుగా విభజించి ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటివరకు 11 క్లస్టర్ల కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. ప్రతి దరఖాస్తుపై అధికారులకు పూర్తి జవాబుదారీతనం ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. కొన్ని సమస్యలను ఇక్కడికక్కడే పరిష్కరిస్తామని, మరికొన్ని సమస్యలకు కొంత సమయం పట్టవచ్చని తెలిపారు. అయితే ప్రతి అర్హత గల దరఖాస్తును నిబంధనల ప్రకారం మూడు నెలల్లోగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకున్నామని అన్నారు.ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ, పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తున్నామని తెలిపారు. గురుకుల పాఠశాలల్లో డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మొటిక్ ఛార్జీలను 200 శాతం పెంచామని చెప్పారు.రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తూ, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు 500 బోనస్ కూడా అందిస్తున్నామని పేర్కొన్నారు. రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వమిదేనని స్పష్టం చేశారు.గత పదేళ్లలో పేదలకు ఇళ్లు ఇవ్వలేదని, అయితే తమ ప్రభుత్వం తొలి దశలోనే లక్షలాది ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని తెలిపారు. ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేస్తున్నామని చెప్పారు. జూన్ 2 నుంచి రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రారంభమవుతుందని, అనంతరం మూడవ, నాల్గవ విడత ఇళ్లను కూడా మంజూరు చేస్తామని వెల్లడించారు. ప్రతి అర్హులైన కుటుంబానికి ఇంటి నిర్మాణానికి 5 లక్షల సహాయం రాజకీయాలకు అతీతంగా అందిస్తామని స్పష్టం చేశారు.ప్రజాదర్బార్ కార్యక్రమాల్లో ఎక్కువగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు వస్తున్నాయని, గత ప్రభుత్వం ఇళ్లు నిర్మించకపోవడమే దీనికి కారణమని పేర్కొన్నారు. ప్రభుత్వం నిధులను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తుండటంతో ప్రజల్లో విశ్వాసం పెరిగిందన్నారు.ధరణి కారణంగా ఏర్పడిన భూ సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కరిస్తున్నామని తెలిపారు. సాదా బైనామా దరఖాస్తులను కూడా ప్రభుత్వం అర్హత ప్రకారం పరిష్కరిస్తుందని చెప్పారు. త్వరలో పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా భూ సమస్యలను పరిష్కరిస్తామని వెల్లడించారు.నిరుద్యోగ యువతకు తొలి ఏడాదిలోనే 70 వేలకు పైగా ఉద్యోగాలు కల్పించామని మంత్రి తెలిపారు. పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి ఎలాంటి లీకులు లేకుండా ప్రతిభావంతులైన అభ్యర్థులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో నిరుద్యోగ యువతకు మరిన్ని శుభవార్తలు అందిస్తామని తెలిపారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఏదులాపురం మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం మున్సిపాలిటీ పరిధిలో తొలి ప్రజాదర్బార్ కార్యక్రమమని తెలిపారు. ఇప్పటివరకు గ్రామాల వారీగా క్లస్టర్ స్థాయిలో ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహించామని, ఆ కార్యక్రమాల ద్వారా సుమారు 16 వేల దరఖాస్తులు స్వీకరించినట్లు వెల్లడించారు.మంత్రి ఆదేశాల మేరకు ప్రతి దరఖాస్తును అత్యంత ప్రాధాన్యంతో పరిశీలిస్తున్నామని, నిబంధనలు, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు జయలక్ష్మి, మమత మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం వచ్చాక తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైందని, ప్రస్తుతం సొంత ఇంట్లో ఆనందంగా జీవిస్తున్నామని తెలిపారు. అలాగే అర్హులైన పేద కుటుంబాలకు రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం వంటి పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. ఈ పథకాల ద్వారా ప్రతి నెల సుమారు 4 వేల రూపాయల వరకు ఆదా అవుతోందని వారు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ అనిత, వైస్ చైర్మన్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, మునిసిపల్ కమీషనర్, జిల్లా అధికారులు, వార్డ్ మెంబర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాది రైతు పక్షపాతి ప్రభుత్వం

రబీలో రైతులు పండించిన చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొంటాం.

ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొన్నాం.

4600 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో వేశాం- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వెల్లడి.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మే 14(లోకల్ గైడ్) .దేశంలో వరి పండించడంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. గురువారం నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి ఆయన నల్గొండ జిల్లా, కనగల్ మండలం చెట్ల చెన్నారం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్న అనంతరం అక్కడే రైతులతో ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గడచిన రెండున్నర సంవత్సరాలలో అత్యధికంగా వరి పండించిన కొనుగోలు చేసిన రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు .ప్రతి రైతుకు మద్దతు ధర వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం 22 వేల కోట్ల రూపాయలను చెల్లించి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ రబీలో 65 లక్షల ఎకరాలలో 140 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండిందని తెలిపారు. అందులో 80 నుండి 90 లక్షలు మెట్రిక్ టన్నులు ప్రభుత్వం కొనుగోలు చేయనుందని, ధాన్యం కొనుగోలుకై 18.67 కోట్ల గన్ని బ్యాగులను పిపిసి సెంటర్లకు పంపించినట్లు మంత్రి వెల్లడించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని, ప్రతి సెంటర్తో పాటు, మండల ,నియోజకవర్గ స్థాయిలో అధికారులను నియమించామని ,ధాన్యం కొనుగోలుకు అన్ని రకాల వాహన ాలను వినియోగించుకునేలా జిల్లా కలెక్టర్లకు విస్తృత అధికారాలు కల్పించామని ,రాష్ట్రవ్యాప్తంగా రబీ ధాన్యం కొనుగోలుకు 8575 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని ,ఇప్పటివరకు 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నామని,4600 కోట్ల రూపాయలు రైతుల అకౌంట్లలో జమ చేయడం జరిగిందని, రానున్న రెండు, మూడు రోజుల్లో మరో 9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లులకు పంపించడం జరుగుతుందని,అలాగే 3000 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయనున్నామని చెప్పారు. మూడు లక్షల 84,000 మంది రైతుల ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేసినట్లు మంత్రి వెల్లడించారు.నల్గొండ జిల్లాకు సంబంధించి ఐదు లక్షల 46000 ఎకరాల్లో 14 లక్షల 65 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం పండిందని,ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నల్గొండ జిల్లాలో 7 లక్షల 24 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, నల్గొండ జిల్లాలోనే 456 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని ,కోటి 22 లక్షల గన్ని బ్యాగులు ఇచ్చామని, 53,611 మంది రైతులకు మద్దతు ధర చెల్లించి 692 కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని, రెండు, మూడు రోజుల్లో మరో 400 కోట్లు రైతుల ఖాతాలలో ట్రాన్స్ఫర్ చేయనున్నట్లు వెల్లడించారు. జిల్లాలో 1000 వాహనాలను రబీ ధాన్యంకై ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు పండించిన ధాన్యాన్ని ఎంఎస్పీ చెల్లించి కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని, ధాన్యం సేకరణలో పశ్చిమబెంగాల్ కూలీలను వినియోగిస్తున్నందున అక్కడ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా హమాలీల సమస్య ఉత్పన్నమైందని ,తరుగు,తాలు విషయంలో మిల్లర్లు ,ట్రేడర్లు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా 1800 మిల్లులు ఎంఎస్పి ఆపరేషన్ లో పాల్గొంటున్నాయని, 12 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన ఇంటర్మీడియట్ గోదాం సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి వెల్లడించారు.రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రబీలో రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొంటుందని ,అంతేకాక నిర్దేశించిన సమయంలో రైతుల ఖాతాలలో ధాన్యం డబ్బులు జమ చేయడం జరుగుతుందని, ట్రాన్స్పోర్ట్ ,హమాలి సమస్యలను అధిగమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని, ఈసారి పెద్ద ఎత్తున పంట వచ్చిందని, రైతులకు కష్టం కలగకుండా రైతుల చెంతకే వచ్చి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొంటున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ గతంలో కంటే ఈ రబీలో నల్గొండ జిల్లాలో అత్యధిక ధాన్యం పండిందని ,గతం తో పోలిస్తే 30000 మెట్రిక్ టన్నుల ధాన్యం అధికంగా పండినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలులో ఏర్పడిన హమాలి, ట్రాన్స్పోర్ట్ సమస్యను పరిష్కరించడం జరిగిందని , బుధవారం ఒక్కరోజే నల్గొండ జిల్లాలో 19000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, రానున్న పది రోజుల్లో ధాన్యం కొనుగోలు పూర్తి చేస్తామని తెలిపారు. ఏ ఎంఆర్పి కాలువల లైనింగ్ కోసం 450 కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరుగుతున్నదని, ఎస్ఎల్ బి సి సొరంగం పూర్తయితే జిల్లాలో మరింత ధాన్యం దిగుబడులు పెరుగుతాయి అన్నారు .లారీలు అవసరం ఉంటే మరిన్ని వినియోగించాలని, ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. ప్రాధాన్యత క్రమంలో లారీలు అవసరం ఉన్న కొనుగోలు కేంద్రాలకు ముందుగా పంపించాలని చెప్పారు. రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు సాఫీగా నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎస్ పి శరత్చంద్ర పవర్ ,రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, డి సి ఓ పత్యా నాయక్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రామ్ పతి నాయక్, డిఎస్ఓ వెంకటేశం, మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయాదేవి, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు మంత్రుల వెంట ఉన్నారు.

## నీట్ పేపర్ లీకేజ్ పై యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన

పీఎం మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,మే14(లోకల్ గైడ్ న్యూస్):నీట్ నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్ అయిందని, నర్సంపేట అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ అన్నారు. నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద నీట్ యూజీ-2026 పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీపై నర్సంపేట నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ ఆధ్వర్యంలో నీట్ పరీక్ష లీకేజీని నిరసిస్తూ పెద్ద సంఖ్యలో యూత్ కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నీట్ యూజీ-2026 నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం అట్టర్‌ఫ్లాప్ అయిందని విమర్శించారు నీట్ లీకేజీకి బాధ్యత వహిస్తూ వెంటనే కేంద్ర మానవ వనరులశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఎన్టీఏ డైరెక్టర్ జనరల్ అభిషేక్‌సింగ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షా పత్రం లీకేజీతో దేశంలోని దాదాపు 23లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనం అయిందని ఆవేదన వ్యక్తంచేశారు, లీకేజీ వ్యవహారంలో ఎన్టీఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నదని ఆరోపించారు, 2021, 2024ల్లో జరిగిన లీకేజీల నుంచి గుణపాఠం నేర్చుకోలేదని మండిపడ్డారు బీజేపీ పాలిత రాష్ట్రాలు పేపర్ లీకేజీలకు కేరాఫ్‌గా మారాయని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా లీకేజీ సూత్రధారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, లేకుంటే యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములుకల మనీష్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ బొంత రంజిత్, ఖానాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలగందుల రాజు, నల్లబెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు పున్నం రాజు, గద్ద అఖిల్, కొమ్ము వినయ్, కాట అఖిల్, దేవోజు హేమంత్, మెరుగు శ్రీకాంత్, దేశి సాయి పటేల్, భూక్య సుధీర్ రాథోడ్, కొత్తగట్టు ప్రశాంత్, పడిదల సాకేత్ రావు, చీకటి శివమణి, కీసరి భార్గవ్, కేశెట్టి పవన్, గోల్కొండ వంశీ, సాయి, చేరుపెల్లి అభినవ్, బాణాల శాందు, తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల నేతకు ఘన నివాళి

మానవ హక్కుల వేదిక.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మే 14. (లోకల్ గైడ్).మానవ హక్కుల వేదిక ఉమ్మడి నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో హక్కుల నేత ఆచార్య బుర్ర రాములు 15వ వర్ధంతి సందర్భంగా ఘనంగా గురువారం నల్లగొండ పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మానవ హక్కుల వేదిక ప్రతినిధి చింతమల్ల గురువయ్య మాట్లాడుతూ విశ్వవిద్యాలయ ఆచార్యునిగా బుర్ర రాములు మానవ హక్కుల ఉల్లంఘనలు జరిగిన ప్రతిసారి ప్రజల తరపున ముందుండి పోరాడి మార్గదర్శిగా నిలిచారని వారి స్ఫూర్తిని కొనసాగించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.నేడు సామాజిక,రాజకీయ ఆర్థిక పరిస్థితులలో మానవ హక్కులు నానాటికి అననం కాపాడుతున్న దృష్ట్యా ప్రతి పౌరుడు చైతన్యవంతమై ప్రశ్నలాగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు జీ మోహన్ మాట్లాడుతూ ఆచార్య బుర్ర రాములు ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు జీవితాంతం కట్టుబడి పనిచేసిన మానవ హక్కుల ఉద్యమకారుడని కొనియాడారు.విద్యార్థులు, రైతులు, కార్మికులు, దళితులు, గిరిజనులు వంటి అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన నిరంతరం పోరాడారని తెలిపారు.రాష్ట్రంలో జరిగిన ఎన్నో ప్రజా సమస్యలపై ఆయన గొంతెత్తి ప్రశ్నిస్తూ సామాజిక న్యాయం కోసం కృషి చేశారని గుర్తుచేశారు.ప్రజల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో, నిర్బంధాలు, అక్రమ అరెస్టులు, హక్కుల ఉల్లంఘనలపై నిర్భయంగా స్పందించడంలో ఆయన పాత్ర విశిష్టమని పేర్కొన్నారు.అదేవిధంగా యువతలో సామాజిక చైతన్యం పెంపొందించేందుకు బుర్ర రాములు చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. సమానత్వం, ప్రజాస్వామ్యం, మానవ హక్కుల పరిరక్షణ కోసం ఆయన చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ ప్రజా సమస్యలపై స్పందిస్తూ హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అక్కినపల్లి వీరస్వామి, రాష్ట్ర నాయకులు మోహన్, చింతమల్ల గురవయ్య, కే.పర్వతాలు, పందుల సైదులు, ఇందూరి సాగర్, వెంకటరమణ,లక్ష్మల్ల మధు, జానకిరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరు మండలంలో ఇంటింటి సర్వే ప్రక్రియ ను పరిశీలించిన కలెక్టర్ నారాయణ రెడ్డి.



రంగారెడ్డి జిల్లాబ్యూరో, ( లోకల్ గైడ్ ): కందుకూర్ మండలంలో జన గణన -- 2027 లో భాగంగా గురువారం నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే ప్రక్రియను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటి సర్వే నిర్వహణ, వివరాల నమోదు, డేటా సేకరణ ప్రక్రియలను కలెక్టర్ సి నారాయణ రెడ్డి పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్యుమరేటర్లు ఇండ్ల గణన ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా సమర్థవంతంగా నిర్వహించాలని, ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ఇండ్ల జాబితా బ్లాక్ లలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. జనగణన గృహ జాబితా ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్త వహించాలని, ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేయాలని తెలిపారు. సర్వే ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి ఇంటిని కవర్ చేయాలని, ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ఇండ్ల జాబితా బ్లాక్ లలో ఏ ఒక్క కుటుంబం మిగలకుండా అన్ని కుటుంబాల వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. సర్వేలో సేకరించే సమాచారం ఖచ్చితంగా నమోదు చేయాలని, డిజిటల్ ఎంట్రీలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఫీల్డ్ స్థాయిలో పని చేస్తున్న సిబ్బంది ప్రజలకు జనగణన ప్రాధాన్యతను వివరించి ప్రజల సహకారం పొందాలని తెలిపారు. ఇంటింటి సర్వే ప్రక్రియను అధికారులు నిర్దేశిత గడువులోపు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లు సర్వే చేస్తున్న ఇంటిని దగ్గరుండి కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కందుకూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, కందుకూర్ తహశీల్దార్, ఎంపిడిఓ, సంబంధిత శాఖల అధికారులు, సర్వే సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ ఏ ఒక్కరి సొత్తు కాదు, విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి.

.కాంగ్రెస్ యువ నాయకుడు కేకే కృష్ణ.

కేకే కృష్ణ ఔదార్యం ప్రతిభను చాటిన పదవ తరగతి విద్యార్థులకు నగదు బహుమతుల అందజేత.



( లోకల్ గైడ్ ). బహుమతులను ప్రధానం చేసిన ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాకారం చంద్రశేఖర్. నేటి సమాజంలో విద్య ఎంతో విలువైందని, విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కాంగ్రెస్ యువ నాయకులు కేకే కృష్ణ విద్యార్థులకు సూచించారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కేకే కృష్ణ తన ఔదార్యాన్ని చాటి నగదు పురస్కారాలను అందజేశారు. చౌదరిగుడ మండల కేంద్రం నుంచి 560 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన శివలీలకు రూ. 10000, అదేవిధంగా ద్వితీయ స్థానంలో నిలిచిన నవీన్ గౌడ్ కు రూ. 10000 చొప్పున నగదు పురస్కారాలను అందించారు. అంతేకాకుండా వీళ్లకు ఇంటర్మీడియట్లో కావలసిన పుస్తకాలను తానే సొంత ఖర్చులతో అందజేస్తానని మాట ఇచ్చాడు. మరింత ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు. విద్యార్థులు ఎంత ఉన్నత స్థాయికి ఏదైనా తన సహకారం తప్పకుండా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఎంపీడీవో జగదీశ్వర్, ఎమ్మార్వో సుశీల, స్కూల్ హెచ్ఎం సునీత, పాఠశాల యజమాని ప్రవీణ్ కుమార్ కోరిక మేరకు పాఠశాలకు వాటర్ ఫిల్టర్ అందించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాకారం శేఖర్, తూంపల్లి సర్పంచ్ రామచంద్రయ్య, గుంజల పహాడ్ మాజీ ఎంపీటీసీ సత్యం, డిప్యూటీ సర్పంచ్ అజ్జు, ఎజాజ్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## వరి, మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ): రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలంలో ఏర్పాటు చేసిన వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి గురువారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ, లోడింగ్, లిఫ్టింగ్ తదితర పనుల పురోగతిని కలెక్టర్ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. లోడింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, అందుకు అవసరమైన లారీలు, హమాలీలను తగిన సంఖ్యలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా కాంటా వేసి మిల్లులకు తరలించే చర్యలు చేపట్టాలన్నారు. రైతులు తమ పంటను విక్రయించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని తెలిపారు. తేమ శాతం, నాణ్యత ప్రమాణాల పరిశీలనలో పారదర్శకత పాటించాలని సూచించారు. ట్యాబ్ ఎంట్రీలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. వివరాలు నమోదు చేసే రిజిస్టర్ పరిశీలించారు. వరి, మొక్కజొన్న నిల్వలో ఎటువంటి నష్టం జరగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యాన్ని భద్రపరిచేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన గన్ని బ్యాగులను, టార్పలిన్ లను అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ పర్యటనలో కందుకూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, తహసీల్దార్, మార్క్ ఫెడ్ అధికారి, మండల వ్యవసాయ అధికారి, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## షీప్స్ అండ్ గోట్స్ కార్పొరేషన్ చైర్మన్ గా సరిత తిరుపతయ్య ప్రమాణ స్వీకార మహోత్సవం

శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి వాకిటి శ్రీహరి



కుత్బుల్లాపూర్ మే 14 (లోకల్ గైడ్ ప్రతినిధి)మాసబ్ ట్యాంక్, విజయ్ నగర్ కాలనీలో జరిగిన కార్యక్రమంలో ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సరిత తిరపతయ్య మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి. టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్కి మంత్రివర్యులు వాకిటి శ్రీహరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ఫిష్ అండ్ గోట్స్ కార్పొరేషన్ కి,నూతన సంస్కరణలకు తన వంతు కృషి చేస్తానని, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్. చైర్మన్ మెట్టు సాయి, కొండ సురేఖ దేవదాయ శాఖ మంత్రి, వాకిటి శ్రీహరి పశుసంవర్ధక శాఖ మాత్యులు విమలక్క, సీఎన్ రెడ్డి రహమత్ నగర్ కార్పొరేటర్, చరణ్ కౌశిక్ యాదవ్, కాల్వ సుజాత, అలంపూర్ ఎక్స్ ఎమ్మెల్యే సంపత్ కుమార్,,సాయి, గుంజ రేణుక, గూడూరు శ్రీనివాస్, లోకేష్ యాదవ్, కిషోర్ రెడ్డి, పెరికే శామ్, రేఖ గౌడ్, వైస్ చైర్మన్ నగేష్, నాగరాజు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ అధికారులు పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## దానవాయిపేటలో ఘనంగా ‘ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట’ కార్యక్రమం

చర్ల : లోకల్ గైడ్ : తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్ల మండలం దానవాయిపేట మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ‘ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట’ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయులు రాజు మాట్లాడుతూ, వేసవి సెలవుల అనంతరం బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించడమే ‘బడి బాట’ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అందుబాటులో ఉన్న అన్ని వసతులను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ సర్పంచ్ తుర్రం రవికుమార్ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి బిడ్డ బడికి వెళ్లేలా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని, పాఠశాల అభివృద్ధికి గ్రామ పంచాయతీ తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ‘విద్య మా హక్కు’, ‘మీ పిల్లలను మన పాఠశాలలో చేర్పించండి’ అనే నినాదాలతో ర్యాలీ కొనసాగింది. జూన్ 6 నుండి జూన్ 19 వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో 1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో బోధన ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు కణితి రజని, ఉపాధ్యాయులు చింతకాయల హరిబాబు, సుహాసిని, పీసా మొబలైజర్ రమేష్, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా విజయ్ కుమార్ నాయుడు నియామకం



చర్ల : లోకల్ గైడ్ : చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా విజయ్ కుమార్ నాయుడు నియమితులయ్యారు. పార్టీ రాష్ట్ర నాయకత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. పార్టీలో ఎంతోకాలంగా క్రియాశీలకంగా పనిచేస్తూ ప్రజా సమస్యలపై పోరాడుతున్న విజయ్ కుమార్ నాయుడుకు ఈ బాధ్యతలు అప్పగించడం పట్ల కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. మండల స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజలకు చేరువ చేసే విధంగా కృషి చేస్తానని ఆయన తెలిపారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి విజయ్ కుమార్ నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, కార్యకర్తలందరిని కలుపుకొని ముందుకు సాగుతానని పేర్కొన్నారు. విజయ్ కుమార్ నాయుడు నియామకాన్ని పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు స్వాగతిస్తూ అభినందనలు తెలిపారు.

## కాజీపేట ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన జె. శ్యామ్ సుందర్



హనుమకొండ టౌన్,మే (లోకల్ గైడ్ న్యూస్):?కాజీపేట నూతన పోలీస్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు జె. శ్యామ్ సుందర్ స్వీకరించారు. కాజీపేట పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా జె. శ్యామ్ సుందర్ బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల ప్రక్రియలో భాగంగా ఆయనను సి సి ఆర్ బి నుండి కాజీపేట ఎస్.హెచ్.ఓగా నియమించారు.

## జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా విద్యా వారోత్సవాలు.




లోకల్ గైడ్, జిల్లేడు చౌదరి గూడెం.రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యతను కల్పిస్తుందని తహసిల్దారు జగదీశ్వర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహ సిల్దార్ జగదీశ్వర్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీమతి సునీత తదితరులు పాల్గొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో విద్యార్థులతో భారీ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ జగదీశ్వర్, మండల అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సునీత, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కె. కె. కృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శేఖర్, మండల మాజీ ఎంపిపి ఎజాజ్, వివిధ గ్రామాల సర్పంచులు, కెకె కృష్ణ, ఉమ్మడి మండల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి.

రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ): ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసుకుంటూ, ప్రభుత్వ పాఠశాలల్లో అధిక సంఖ్యలో విద్యార్థులు చేరే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 13వ తేదీ నుంచి ప్రారంభమయిన విద్యా వారోత్సవాలలో భాగంగా గురువారం జయశంకర్ బడిబాట, పేరెంట్ టీచర్ మీటింగ్ ను రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలం నేదునూర్ తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 11 నుండి విద్యా వారోత్సవాలను ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా నేడు జయశంకర్ బడిబాట, పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో నెలకు ఒకసారి పేరెంట్ టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తారు, తమ పిల్లలు ఏవిధంగా చదువుతున్నారో ఈ మీటింగు ద్వారా తెలుసుకోవడం జరుగుతుందని, అలాంటి సమావేశాలను మన ప్రభుత్వ పాఠశాలలో కూడా నిర్వహించి తల్లిదండ్రులకు వారి పిల్లలు చదువులో ఏవిధంగా రాణిస్తున్నారో తెలియజేయవలసిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వెరీ క్వాలిఫైడ్ టీచర్స్ బోధన చేయడం జరుగుచున్నదని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, రెండు జతల యూనిఫామ్ కూడా అందించడం జరుగుతున్నదని తెలిపారు . ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కలిసి పని చేయడం ద్వారా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో బోధనా అందించి విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చేందుకు వీలవుతుందని, అందుకు గ్రామ స్థాయి పాలకవర్గం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు అధిక సంఖ్యలో చేరేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ప్రభుత్వ పాఠశాలలలో చేరేలా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల వసతులను కల్పించడం జరుగుచున్నది, తల్లిదండ్రుల తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో కాకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అందించే అన్నీ వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులే నేడు అని రంగాల్లో రాణించడం జరుగుతున్నదని, అంతే కాకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు సమస్యలను ఎదుర్కొనే శక్తి అలవాడుతుందన్నారు. సమస్యలను పరిష్కరించే అవగాహన కలుగుతుందని తెలిపారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్ లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినిలను ఈ సందర్భంగా కలెక్టర్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఇక ముందు కూడా ఇదే స్ఫూర్తితో ఉన్నత చదువులలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేదునూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ విష్ణుప్రియా, ఎంపిడిఓ, తహశీల్దార్ గోపాల్, ఎమ్ఈఓ, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు దశాబ్దాల ప్రజాసేవకు ప్రతీకగా తుమ్మల నాగేశ్వరరావు



తుమ్మల నాగేశ్వరరావు ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోలిన లంక రాజు

భద్రాచలం: లోకల్ గైడ్ : తెలంగాణ రాజకీయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న రాష్ట్ర మార్కెటింగ్ మరియు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రజాసేవలో 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భద్రాచలంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోలిన లంక రాజు మాట్లాడుతూ, సాధారణ రైతు కుటుంబం నుంచి రాజకీయాల్లోకి వచ్చిన తుమ్మల నాగేశ్వరరావు తన క్రమశిక్షణ, పరిపాలనా దక్షత, ప్రజా సమస్యలపై అవగాహనతో రాష్ట్ర రాజకీయాల్లో విశిష్ట గుర్తింపు పొందారన్నారు. నాలుగు దశాబ్దాలుగా ప్రజాసేవలో కొనసాగుతూ పలు కీలక పదవులు నిర్వహించిన ఆయన అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధిలో తుమ్మల చేసిన సేవలు చిరస్మరణీయమని, రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులు, వ్యవసాయ రంగ బలోపేతం, గ్రామీణ అభివృద్ధి వంటి అంశాల్లో తీసుకున్న నిర్ణయాలు వేలాది మంది రైతులకు, సాధారణ ప్రజలకు ఎంతో మేలు చేశాయని పేర్కొన్నారు. రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం కలిగిన ఆయనను ప్రజలు అభివృద్ధి ప్రదాతగా అభివర్ణిస్తుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెల్లం వెంకట్రావుతో కలిసి కాంగ్రెస్ నాయకులు పోలిన లంక రాజు, సుందరి సురేష్, పోట్రూ బ్రహ్మానంద రెడ్డి తదితరులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావును శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులు, కార్యకర్తల సహకారమే తన రాజకీయ ప్రస్థానానికి బలమని పేర్కొన్నారు. ప్రజా సేవే తన జీవిత లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అబద్దాలు ప్రచారం చేయడంలో వంశీక్రిష్ణకు సాటిలేరు

-ఉద్దేశపూర్వకంగానే కేంద్రంపై నిందలు..

-కాంగ్రెస్ పాలనలో నీకే ప్రోటోకాల్ దిక్కులేదు..

-బిజెపిని విమర్శిస్తే ఇక ఊరుకునే పరిస్తితి లేదు..

-పెద్దపల్లి ఎంపికి బిజెవైఎం నేతల కౌంటర్..




పెద్దపల్లి, మే14:లి (లోకల్ గైడ్ )కేంద్ర ప్రభుత్వంపై పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు వంశీక్రిష్ణ ఉద్దేశ్యపూర్వకంగానే అసత్య ఆరోపణలు చేస్తున్నారని భారతీయ జనతా యువమోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉప్పు కిరణ్ మండిపడ్డారు. గురువారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్బులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణా రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని, బిహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకే నిధులు కేటాయిస్తోందని అబద్దాలు ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల అభివృద్ధికి ప్రధాని నరేంద్రమోదీ నిజాయతిగా నిధులు కేటాయిస్తున్నారని స్పష్టం చేశారు. రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధికి, ఆర్వోబిల నిర్మాణానికి, పరిశ్రమల ఏర్పాటుకు తగిన ప్రోత్సాహకాలు అందిస్తోందన్నారు. ఇటీవల ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన విషయం, రామగుండం ఆర్ఎఫ్సిఎల్ పున:ప్రారంభం సందర్భంగా రూ.5,250కోట్లు ఇచ్చిన సంగతి ఎలా మరిచారని నిలదీశారు. మీ ప్రభుత్వంలో మీకే తగిన గుర్తింపు లేదని, ప్రోటోకాల్ విషయంలో మీకు జరుగుతున్న అవమానాలు ప్రజలకు తెలుసునన్నారు. మీ పరువును కాపాడటం కోసం జిల్లా కలెక్టరును టార్గెట్ చేయడం నిజం కాదా అని అడిగారు. అసలు మీరు మంచిర్యాల జిల్లాకు ఎంపియా, లేక పెద్దపల్లి జిల్లాకు ఎంపియా అని మీ కార్యకర్తలే సోషల్ మీడియాలో ప్రశ్నించడమేంటని ఎద్దేవా చేశారు. 1400మంది హిందూ అమ్మాయిలపై అత్యాచారం జరిపిన వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చిందని, అలాంటి దుర్మార్గపు పార్టీలో ఉన్న మీరు బిజెపి గెలుపు గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఇకపై అసత్యాలు, అబద్దాలు ప్రచారం చేయడం మానుకోవాలని, లేనిపక్షంలో ప్రజల నుండి ప్రతిఘటన తప్పదని కిరణ్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు వెంకన్న, పట్టణ ఉపాధ్యక్షులు పోగుల రాజు, పట్టణ కార్యదర్శి కుశనపల్లి మధుకరణ్ బాగావత్, పట్టణ అధ్యక్షులు కుక్క అంజి, ఎస్సిమోర్చా పట్టణ అధ్యక్షులు సిందే శివసాయి, హర్ష, మహేష్, హరీష్, గదాసి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్క జొన్నల కొనుగోలు సబ్ సెంటర్ను ప్రారంభం



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మే 14 (లోకల్ గైడ్ తెలంగాణ)సుల్తానాబాద్ మండలం, మియాపూర్ గ్రామంలో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్క జొన్నల కొనుగోలు సబ్ సెంటర్ను స్థానిక నాయకులతో కలిసి



ప్రారంభించిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ పలు గ్రామాల సర్పంచ్ లు మరియు మండల పార్టీ అధ్యక్షులు పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వ బీసీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారులుగా నియమితులైన వి హనుమంతరావుకి శుభకాంక్షలు తెలియజేసినతెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లింగ్విస్టిక్ మైనారిటీ సెల్ చైర్మన్ రాజేష్ కుమార్ అగర్వాల్



కుత్బుల్లాపూర్ మే 14( లోకల్ గైడ్ ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ ప్రభుత్వ బీసీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారుగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు వి. హనుమంతరావుఅధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంలో పలువురు సీనియర్ నాయకులు మరియు ప్రజాప్రతినిధులు వి. హనుమంతరావుకి హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లింగ్విస్టిక్ మైనారిటీ సెల్ చైర్మన్ రాజేష్ కుమార్ అగర్వాల్ మరియు అవినాష్ పాల్గొని వి. హనుమంతరావుకి తమ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి, ప్రజాసేవలో విజయవంతమైన పదవీకాలం కొనసాగాలని ఆకాంక్షించారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి.

- తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి.- ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, పౌష్టిక ఆహారం.- గ్రామ సర్పంచ్ డి.వై.చిన్న నర్సింహులు.- పెద్దేముల్ గ్రామంలో ఘనంగా బడి బాట ర్యాలీ.



( లోకల్ గైడ్ :తాండూర్:ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తమ వంతు సహకారంగా ప్రజా ప్రతినిధులు మద్దతు తెలిపారు. అదేవిధంగా పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని పెద్దేముల్ గ్రామ సర్పంచ్ డివై చిన్న నరసింహులు పేర్కొన్నారు. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ వీధుల్లో బడిబాట ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెంచాలని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ డి.వై. చిన్న నర్సిములు మాట్లాడుతూ.... విద్యతోనే సమాజంలో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి గ్రామపంచాయతీ తరఫున ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం ఉపసర్పంచ్ డి.వై. ప్రసాద్ మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెంచేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. బడి బయట ఉన్న పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్పించేందుకు గ్రామస్థులు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని గెజిట్ ప్రధానోపాధ్యాయురాలు సునీత సూచించారు.విద్యార్థుల సమగ్ర వికాసానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పాఠశాలలో మౌలిక వసతుల అభివృద్ధికి అందరి సహకారంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ విద్యా కమిటీ సభ్యులు, గ్రామ కార్యదర్శి, గ్రామస్థులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ మంత్రి పదవికి రాజీనామా చేయాలి : చెర్ప రవీందర్ డిమాండ్



బీజేపీ, బీఆర్ఎస్ నాయకులను చూసి మహిళలు భయపడుతున్నారు : సీతక్క యువసేన జిల్లా అధ్యక్షుడు

ములుగు జిల్లా, మేడారం : లోకల్ గైడ్ :కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని సీతక్క యువసేన జిల్లా అధ్యక్షుడు చెర్ప రవీందర్ డిమాండ్ చేశారు. మేడారంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, బండి సంజయ్ కుమారుడు బండి భగీరత్‌పై సోషల్ మీడియాలో వస్తున్న ఆరోపణల నేపథ్యంలో పూర్తి స్థాయి విచారణ జరిపి, నిజానిజాలు వెలుగులోకి తేవాలని కోరారు. తాడ్వాయి మండలంలో మహిళలు బీజేపీ, బీఆర్ఎస్ నాయకులను చూసి భయపడుతున్న పరిస్థితి ఏర్పడిందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచార ఘటనలకు పాల్పడుతున్న వారిలో రాజకీయ నాయకుల పేర్లు వినిపించడం ఆందోళనకరమని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పాలనలో మహిళలకు భద్రత లేకుండా పోయిందని ఆరోపించారు. మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై వెంటనే కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని చెర్ప రవీందర్ డిమాండ్ చేశారు.

# కేంద్రం ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

నారాయణపేట జిల్లా అధికారులకు ఎంపీ డీ కే అరుణ దిశా నిర్దేశం.




నారాయణపేట మే 14:(లోకల్ గైడ్ తెలంగాణ)కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని, అర్హులందరికీ ఆయా పథకాలను లబ్ధి చేకూర్చాలని పాలమూరు ఎంపీ, దిశ కమిటీ చైర్ పర్సన్ డీ కే అరుణ అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి,సమన్వయ మరియు పర్య వేక్షణ కమిటీ (దిశ) మూడవ సమావేశం పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డీ.కే. అరుణ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక, మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సదా శివారెడ్డి పాల్గొన్నారు. సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా నిధులతో,కేంద్ర ప్రభుత్వ నిధులతో వివిధ శాఖల ద్వారా అమలు జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాల గురించి సమావేశంలో సమీక్షించారు. మొత్తం 45 ప్రభుత్వ శాఖల పరిధిలో కేంద్ర ,రాష్ట్ర నిధులతో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఎంపీ డీకే అరుణ అధికారులతో సుధీర్ఘంగా చర్చించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో అమలు అవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను రాజకీయాలకు అతీతంగా క్షేత్ర స్థాయిలో సక్రమంగా, పారదర్శకంగా అమలు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో లోటు పాట్లు ఉంటే సరి చేసుకుని పూర్తి స్థాయిలో అమలు జరిగి ప్రజలకు ఉపయోగపడేలా సమావేశంలో సమీక్షించి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని,జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని అధికారులకు ఆమె సూచించారు. కేంద్రం ప్రభుత్వ నిధులు,రాష్ట్ర వాటా నిధులతో అమలు చేస్తున్న కేంద్ర పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా సంబంధిత శాఖల అధికారులు బాధ్యత వహించాలని అన్నారు. జిల్లా అభివృద్ధి సమన్వయ,పర్యవేక్షణ కమిటీ సమావేశం మూడు నెలల కొక సారి నిర్వహించి కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వం వాటా నిధులతో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు సమీక్షించి విజయవంతంగా అమలు చేసి ప్రజలకు లబ్ధి చేకూరేలా సమావేశంలో చర్చించి సంబంధిత శాఖల ద్వారా పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. పథకాలు,కార్యక్రమాల అమలులో లోపాలు ఉంటే సవరించుకొని ఎవరికి చేరాలో వారికి లబ్ధి జరిగినప్పుడు లక్ష్యం నెరవేరుతుందన్నారు.సమావేశం లో గత సమావేశంలో చర్చించిన అంశాలపై ఆయా శాఖలు తీసుకున్న చర్యా నివేదిక పై చర్చించారు. సమావేశంలో జిల్లా పంచాయతీ,,వైద్య ఆరోగ్య శాఖ, వ్యవసాయ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, విద్యుత్ శాఖ, గృహ నిర్మాణ,పంచాయతీ రాజ్,విద్యా శాఖ, డీ డబ్ల్యు ఓ, ఎస్సీ అభివృద్ధి, ఆర్ డబ్ల్యు ఎస్, పౌర సరఫరాల శాఖ, నాబార్డు, మైనింగ్ శాఖ, పశు సంవర్ధక, మత్స్యశాఖ, భూగర్భ జల వనరుల శాఖ, జిల్లా మార్కెటింగ్, చీఫ్ ప్లానింగ్, ఉద్యాన శాఖ, ఇరిగేషన్, కార్మిక శాఖ, నేషనల్ హైవే,ఆర్‌డబి, తంతి తపాల( పోస్టల్), జిల్లా పరిషత్, ఎల్ డి ఎం, డీ ఎఫ్.ఓ, డీ వై ఎస్.వో, ప్రజా ఆరోగ్య శాఖ, మున్సిపాలిటీ లు, మిషన్ భగీరథ, చేనేత జౌళి శాఖ ద్వారా చేపట్టిన కార్యక్రమాలపై సుదీర్ఘంగా సమీక్షించారు.తొలుత జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి జిల్లాలో 272 గ్రామ పంచాయతీలకు గాను 201 గ్రామాల్లో సొంత పంచాయతీ కార్యాలయ భవనాలున్నాయని, మిగతా 71 పంచాయతీలకు సొంత భవనాలు లేవని తెలిపారు. స్పందించిన ఎంపీ అరుణ ఇప్పటికీ సొంత పంచాయతీ కార్యాలయ భవనాలు లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. గతంలో చాలా మంది సర్పంచులు చేసిన పనులకు నేటికి బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారని ఆమె తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయ చంద్రమోహన్ మాట్లాడుతూ.. ఆయుష్ మాన్ భారత్ కింద జిల్లాలో ఇప్పటివరకు 2533 మంది వివిధ శాస్త్రచికిత్సలు పాటు చేసుకుని 5 నుంచి 10 లక్షల లోపు లబ్ధి పొందారని చెప్పారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లో వైద్యులు ఉన్నారా లేదా అని ఎంపీ ఆరా తీశారు. వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలను జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ పీఎం కిసాన్ యోజన పథకం లబ్ధినీ, ఎరువుల సబ్సిడీ ద్వారా ఇప్పటివరకు కేంద్రం 207 కోట్ల ను చెల్లిందని చెప్పారు. సాయిల్ హెల్త్ కార్డ్ లు శాంపిల్స్ తీసి రైతులకు కార్డులు పంపిణీచేస్తున్నట్లు వివరించారు. ఎంపీ.డి. కె అరుణ స్పందిస్తూవ్యవసాయ యాంత్రీకరణ పథకం లో వచ్చిన దరఖాస్తులు నుండి లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా పెద్ద రైతుల కు కాకుండా చిన్న సన్న కారు రైతులకు ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద 134 దరఖాస్తులు వచ్చినట్టు విద్యుత్ శాఖ ఎస్.ఈ. నవీన్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో కేంద్రం వాటా గురించి తెలిపిన ఎంపీ అరుణ ఇండ్ల మంజూరి నీ పార్టీలకు అతీతంగా చేయాలని హౌసింగ్ పీడీ శంకర్ నాయక్ ను ఆదేశించారు. జిల్లాలో 19 పీఎం శ్రీ స్కూళ్లు ఉన్నాయని, కేంద్రం నుంచి మంజూరైన నిధులను విద్యా శాఖ 90 శాతం వినియోగించుకున్నట్లు విద్యా శాఖ అధికారి గోవింద రాజులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఏ శాఖకు నిధులు మంజూరైనా.. ఎలాంటి అభివృధి కార్యక్రమాల శంకుస్థాపన/ ప్రారంభోత్సవాలు ఉన్నా ఖచ్చితంగా తన సమయం తీసుకుని చేయాలని ఎంపీ అరుణ ఆదేశించారు. ధన్వాడ లో డిగ్రీ కళాశాల భూమిపూజ ఎవరిని అడిగి చేశారని ఎంపీ సంబంధిత అధికారులను ప్రశ్నించారు. అసలు డిగ్రీ కళాశాల నిర్మించాల్సిన స్థలం ఆక్రమణ కు గురైందని, తక్కువ స్థలంలో కళాశాల కట్టాలని చూస్తున్నారనే ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఒకరిద్దరి సంతోషం కోసం కాలేజీ కట్టడం తప్పు అని ఆమె హితవు పలికారు. మహిళా శిశు వికలాంగుల వయో వృద్ధుల శాఖలో మొత్తం మూడు నారాయణపేట, మక్తల్, మద్దూరు ప్రాజెక్టుల పరిధిలో 704 అంగన్ వాడీ కేంద్రాలున్నాయని, వాటిలో 132 కేంద్రాలకు సొంత భవనాలున్నాయని, 273 వివిధ ప్రభుత్వ భవనాలలో కొనసాగుతుండగా, మిగతా 299 అంగన్ వాడీ కేంద్రాలు అద్దె భవనాలలో కొనసాగుతున్నాయని ఐ సీ డి ఎస్ సూపర్ వైజర్ తెలిపారు. జిల్లాలో ఎన్ని అంగన్ వాడీ టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఎంపీ ప్రశ్నించగా 33 అంగన్ వాడీ టీచర్ పోస్టులు, 203 ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయని సూపర్ వైజర్ తెలిపారు. ఇక మిషన్ భగీరథ పథకం ద్వారా జిల్లాలోని అన్ని గ్రామాలకు తాగునీటి సరఫరా జరుగుతుందా లేదా? వేసవిలో ఎక్కడైనా సమస్య ఏర్పడితే వెంటనే పరిష్కరించాలని ఎంపీ మిషన్ భగీరథ ఈ.ఈ నీ ఆదేశించారు. ఉజ్వల పథకం కింద కొత్తగా ఎవరైనా గ్యాస్ సిలిండర్ కోసం దరఖాస్తు చేసుకున్నారా అని సివిల్ సప్లై అధికారి బాల్ రాజ్ ను ప్రశ్నించిన ఎంపీ 300 గ్యాస్ సబ్సిడీ అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అయితే కేంద్రం ప్రభుత్వం ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నా... రేషన్ దుకాణాల్లో మాత్రం కేవలం సీఎం రేవంత్ రెడ్డి ఫోటో మాత్రమే పెడుతున్నారు!.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫోటో ఎందుకు పెట్టడం లేదని సివిల్ సప్లై అధికారినీ ఎంపీ అరుణ నిలదీశారు. రేషన్ బియ్యం లో కేంద్రం వాటా లేదా అని ప్రశ్నించారు. ఇకపై రేషన్ దుకాణాల్లో సీఎం ఫోటో తో పాటు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫోటో ఉండాల్సిందేనని ఎంపీ తేల్చి చెప్పారు. జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు నిరుద్యోగ యువత చిన్న చిన్న పరిశ్రమల ఏర్పాటు కు అవకాశం కల్పించాలన్నారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు అవశ్యకత ను వివరించారు. పశు సంవర్ధక శాఖ లో ఎన్ ఏ ఐ పి, గాలికుంటూ వ్యాధి టీకాల 8వ విడత కొనసాగుతోందని ఆ శాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ - నామ్ మార్కెట్ వల్ల మార్కెట్ యార్డులో వ్యాపారుల మధ్య పోటీ పెరిగి ధరలు బాగా వస్తున్నాయని డీ ఎం వో బాలామణి చెప్పారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ తోటల సాగు గురించి అధికారి సాయిబాబా తెలుపుతూ.. ఈ సారి 2 వేల ఎకరాల సాగు లక్ష్యాన్ని చేరుకుంటాం అన్నారు. జిల్లా లో 10 వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేస్తే జిల్లాలోనే మిల్లు ఏర్పాటుకు అవకాశం వస్తుందన్నారు. కోటకొండ - కోయిల కొండ మధ్యలో రోడ్డు పనులు ఎందుకు నిలిచిపోయాయని, జిల్లాలో ఎన్.హెచ్. విస్తరణ కు ఏమైనా ప్రతిపాదన లు ఉన్నాయా అని ఎంపీ అధికారులను ప్రశ్నించారు. బ్యాంకర్లు రైతులకు సకాలంలో రుణాలు ఇవ్వాలని, మిగతా టార్గెట్ లను పూర్తి చేయాలని ఎల్.డి ఎం కు ఆమె సూచించారు. వన మహోత్సవశీలో నాటిన మొక్కలు పెరిగాయా ? మొక్కలను ఎక్కడ నాటారని ఎంపీ ప్రశ్నించగా అటవీ శాఖ ఆధ్వర్యంలో నాటడం జరిగిందని అధికారి జవాబు ఇచ్చారు. ఉట్కూర్, మక్తల్ ప్రాంతాల్లో పంట పొలాల్లో జింకల సంచారం అధికంగా ఉందని సమస్య కు వీలైనంత త్వరగా పరిష్కారం చూపాలని ఆమె సూచించారు. జిల్లాలో చేనేత సహకార సంఘాల ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారని ఎంపీ ప్రశ్నించగా.. ఓటరు జాబితా తయారు చేస్తున్నామని సహకార సంఘాల ఎన్నికలు త్వరలోనే నిర్వహించే ఏర్పాట్లు జరుగుతున్నాయని చేనేత జౌళి శాఖ అధికారి బాబు తెలిపారు. జిల్లా కేంద్ర మున్సిపాలిటీ లో 27.66 కోట్లతో చేపట్టిన వాటర్ ట్యాంకుల నిర్మాణం ఎంతవరకు వచ్చిందని ఎంపీ అరుణ ప్రజా ఆరోగ్య శాఖ అధికారి నీ ప్రశ్నించారు. జిల్లా కేంద్రం లోని ఎర్రగుట్ట, టీవీ టవర్ వద్ద 10 లక్షల లీటర్ల సామర్థ్యం గల రెండు పెద్ద వాటర్ ట్యాంకుల నిర్మాణాలు ప్రారంభం అయ్యాయని, అలాగే 5 లక్షల లీటర్ల ట్యాంకు నిర్మాణం ప్రారంభం అవుతోందని అధికారి వివరించారు. చివరగాజిల్లా కలెక్టర్ సీహెచ్. ప్రియాంక మాట్లాడుతూ...దిశ సమావేశంలో శాఖల వారీగా చర్చించిన అంశాలపై సంబంధిత శాఖల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని,ఆయా శాఖలు అమలు చేస్తున్న కార్యక్రమాలు లక్ష్యం మేరకు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయా శాఖలు చేపట్టే పనులు ప్రారంభించినప్పుడు ప్రోటోకాల్ తప్పక పాటించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో దిశ కమిటీ సభ్యులు , అన్ని శాఖల జిల్లా అధికారులు, ఎస్. ఈ లు, డీ. ఈ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# లక్ష్మీపురంలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క



ములుగు జిల్లా, కన్నాయిగూడెం : లోకల్ గైడ్ : కన్నాయిగూడెం మండలం లక్ష్మీపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దినసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. గృహ ప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి సీతక్క రిబ్బన్ కట్ చేసి భవనాన్ని ప్రారంభించి గ్రామస్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి గ్రామ పంచాయతీలు కీలకమని పేర్కొన్న మంత్రి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్ జీ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ అప్సర్ పాషా, మండల ఇంచార్జి జాడి రాంబాబు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దానవాయిపేటలో ఘనంగా 'ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట' కార్యక్రమం




చర్ల : లోకల్ గైడ్ :తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్ల మండలం ఆర్.కొత్తగూడెం దానవాయిపేట మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం 'ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాజు మాట్లాడుతూ, వేసవి సెలవుల అనంతరం బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించడమే 'బడి బాట' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు అందుబాటులో ఉన్నాయని, తల్లిదండ్రులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ సర్పంచ్ తుర్రం రవికుమార్ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి బిడ్డ తప్పనిసరిగా విద్యను అభ్యసించేలా చూడాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. విద్య ద్వారానే పిల్లల భవిష్యత్తు ఉజ్వలంగా మారుతుందని పేర్కొంటూ, పాఠశాల అభివృద్ధికి గ్రామ పంచాయతీ తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి గ్రామంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. 'విద్య మా హక్కు', 'మీ పిల్లలను మన పాఠశాలలో చేర్పించండి' వంటి నినాదాలతో ర్యాలీ కొనసాగింది. జూన్ 6 నుండి జూన్ 19 వరకు జరిగే ఈ కార్యక్రమంలో 1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో బోధన అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుర్రం రవికుమార్, వార్డు సభ్యురాలు కణితి రజని, ఉపాధ్యాయులు చింతకాయల హరిబాబు, రాజు, సుహాసిని, పీసా మొబలైజర్ రమేష్, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ సీఐ కి సన్మానం బిర్ఎస్ నాయకులు




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మే 14 (లోకల్ గైడ్ తెలంగాణ)సుల్తానాబాద్ మండల బిర్ ఎస్ నాయకులు సుల్తానాబాద్ సర్కిల్ కి నూతనము గా వచ్చిన సీఐ పి.రంజిత్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ పి.రంజిత్ రావు మాట్లాడుతూ సుల్తానాబాద్ మండల పట్టణ వ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణకు సహాయ సహకారాలు అందించాలని మండల టిఆర్ఎస్ నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో గర్రపల్లి పాక్ చైర్మన్ జూపల్లి సందీప్ రావు,మండల కన్వీనర్ బోయినీ రాజమల్లు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్ళపల్లి మనోజ్ గౌడ్,ఎస్ ఎంపీటీసీ సూర శ్యామ్, సుద్దాల సర్పంచ్ ఒజ్జ సంపత్ పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ మృతి నివాళులర్పించిన నాయకులు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మే 14 కారేపల్లి మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామానికి చెందిన గంగాధరణి రవీంద్ర చారి(38)వెన్నెముక సమస్యతో బాధపడుతూ హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో ఆపరేషన్ అనంతరం చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు.దీంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.రవీంద్ర చారి నిత్యం ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు.పేద కుటుంబానికి చెందిన రవీంద్ర చారి అకాల మృతితో ఆ కుటుంబం దిక్కు తోచని స్థితిలో ఉంది.ఆటో నడుపుకొని జీవించే పేద కుటుంబానికి చెందిన రవి మృతి వల్ల కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆటో యూనియన్ నేతలు కోరారు. రవీంద్ర చారి మృతి విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ముత్యాల వెంకట అప్పారావు, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర నేతలు వెంగళం నాగ బ్రహ్మచారి,తుమ్మోజు రామమూర్తి,ఆటో యూనియన్ నేతలు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.మృతుడు రవీంద్రచారికి భార్య సౌజన్య,కుమారుడు సాత్విక్ ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య ఊషన్నపల్లిలో ఘనంగా బడిబాట కార్యక్రమం



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మే 14 (లోకల్ గైడ్ తెలంగాణ)ఊషన్నపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య పాఠశాల పిల్లలకు నిర్మాణాత్మకంగా, నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అది ప్రభుత్వ పాఠశాలల్లోనే సాధ్యమవుతుందని ఊషన్నపల్లి ప్రభుత్వ ఆంగ్ల మాధ్యమ ప్రాథమిక పాఠశాల



ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అన్నారు.ఆయన ఊషన్నపల్లి గ్రామ వీధుల్లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల ప్రాముఖ్యతను, సౌకర్యాలను తెలియజేసే ప్లెక్సీ బ్యానర్ తో గ్రామ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. 'ప్రభుత్వ పాఠశాలలు ప్రగతికి సోపానాలు, ప్రభుత్వ పాఠశాలల్లో చదువు పిల్లల జీవితాల్లో నింపును వెలుగు' అంటూ గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య గ్రామంలోని హనుమాన్ దేవాలయం చావడి వద్ద గ్రామస్తులు, పిల్లల తల్లిదండ్రులను సమావేశపరిచారు. గ్రామంలోని బడి ఈడు పిల్లలందరినీ ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలకే పంపించాలని ఆయన కోరారు. ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలో పిల్లల కోసం మినరల్ వాటర్ ప్లాంట్, ఫ్రిడ్జ్, ఇంటరాక్టివ్ ప్యానల్ (స్మార్ట్ టీవీ), ప్రతి గదిలో గోడ గడియారాలు, అద్దాలు, ఏర్పాటు చేశామన్నారు. అతి త్వరలోనే కంప్యూటర్లు, సోలార్ విద్యుత్తుతో పాటు కొత్త తరగతి గదుల్లో ఏసీలు, డిస్క్ బెంచీలు ఏర్పాటు చేస్తామన్నారు. పిల్లలకు కావలసిన మౌలిక, భౌతిక సౌకర్యాలను కల్పించడమే కాకుండా వారికి ఉన్నత ప్రమాణాలతో ఉత్తమ విద్యను అందిస్తున్నామని, పాఠశాలకు వరుసగా రెండుసార్లు జిల్లా 'బెస్ట్ ఛాంపియన్ స్కూల్' అవార్డు రావడం దీనికి చక్కని నిదర్శనమన్నారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రాథమిక స్థాయి నుంచి పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్నామన్నారు. 2025-26 విద్యా సంవత్సరంలో ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్షలో 5గురు, గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షలో 7గురు, రాష్ట్రస్థాయి తెలుగు పద్యాల పోటీలో ఇద్దరు పిల్లలు అత్యంత ప్రతిభ కనబరిచి విజయం సాధించారన్నారు. పిల్లలకు ప్రతిరోజు పాలు, టిఫిన్ తో పాటు రుచి, శుచికరమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని, నూతనంగా 21 వస్తువులతో కూడిన విద్యా సామగ్రి కిట్ ను ప్రతి పిల్లవానికి అందజేస్తామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలందరినీ ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనే చేర్పించాలని ఈర్ల సమ్మయ్య కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్యతో పాటు గంగారం హైస్కూల్ టీచర్ జి. రవి, ప్రీ ప్రైమరీ పాఠశాల టీచర్, ఆయాలు శ్రీవాణి, స్రవంతి, విద్యార్థినీ, విద్యార్థులు, పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు, పలువురు పాల్గొన్నారు.

# అబద్దాలు ప్రచారం చేయడంలో వంశీక్రిష్ణకు సాటిలేరు

-ఉద్దేశపూర్వకంగానే కేంద్రంపై నిందలు..

-కాంగ్రెస్ పాలనలో నీకే ప్రోటోకాల్ దిక్కులేదు..

-బిజెపిని విమర్శిస్తే ఇక ఊరుకునే పరిస్తితి లేదు..

-పెద్దపల్లి ఎంపికి బిజెవైఎం నేతల కౌంటర్..




పెద్దపల్లి, మే14:లి (లోకల్ గైడ్ )కేంద్ర ప్రభుత్వంపై పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు వంశీక్రిష్ణ ఉద్దేశ్యపూర్వకంగానే అసత్య ఆరోపణలు చేస్తున్నారని భారతీయ జనతా యువమోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉప్పు కిరణ్ మండిపడ్డారు. గురువారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్బులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణా రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని, బిహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకే నిధులు కేటాయిస్తోందని అబద్దాలు ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల అభివృద్ధికి ప్రధాని నరేంద్రమోదీ నిజాయతిగా నిధులు కేటాయిస్తున్నారని స్పష్టం చేశారు. రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధికి, ఆర్వోబిల నిర్మాణానికి, పరిశ్రమల ఏర్పాటుకు తగిన ప్రోత్సాహకాలు అందిస్తోందన్నారు. ఇటీవల ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన విషయం, రామగుండం ఆర్ఎఫ్సిఎల్ పున:ప్రారంభం సందర్భంగా రూ.5,250కోట్లు ఇచ్చిన సంగతి ఎలా మరిచారని నిలదీశారు. మీ ప్రభుత్వంలో మీకే తగిన గుర్తింపు లేదని, ప్రోటోకాల్ విషయంలో మీకు జరుగుతున్న అవమానాలు ప్రజలకు తెలుసునన్నారు. మీ పరువును కాపాడటం కోసం జిల్లా కలెక్టరును టార్గెట్ చేయడం నిజం కాదా అని అడిగారు. అసలు మీరు మంచిర్యాల జిల్లాకు ఎంపియా, లేక పెద్దపల్లి జిల్లాకు ఎంపియా అని మీ కార్యకర్తలే సోషల్ మీడియాలో ప్రశ్నించడమేంటని ఎద్దేవా చేశారు. 1400మంది హిందూ అమ్మాయిలపై అత్యాచారం జరిపిన వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చిందని, అలాంటి దుర్మార్గపు పార్టీలో ఉన్న మీరు బిజెపి గెలుపు గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఇకపై అసత్యాలు, అబద్దాలు ప్రచారం చేయడం మానుకోవాలని, లేనిపక్షంలో ప్రజల నుండి ప్రతిఘటన తప్పదని కిరణ్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు వెంకన్న, పట్టణ ఉపాధ్యక్షులు పోగుల రాజు, పట్టణ కార్యదర్శి కుశనపల్లి మధుకరణ్ బాగావత్, పట్టణ అధ్యక్షులు కుక్క అంజి, ఎస్సిమోర్చా పట్టణ అధ్యక్షులు సిందే శివసాయి, హర్ష, మహేష్, హరీష్, గదాసి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్క జొన్నల కొనుగోలు సబ్ సెంటర్ను ప్రారంభం



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మే 14 (లోకల్ గైడ్ తెలంగాణ)సుల్తానాబాద్ మండలం, మియాపూర్ గ్రామంలో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్క జొన్నల కొనుగోలు సబ్ సెంటర్ను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ పలు గ్రామాల సర్పంచ్ లు మరియు మండల పార్టీ అధ్యక్షులు పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వ బీసీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారులుగా నియమితులైన వి హనుమంతరావుకి శుభకాంక్షలు తెలియజేసినతెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లింగ్విస్టిక్ మైనారిటీ సెల్ చైర్మన్ రాజేష్ కుమార్ అగర్వాల్



కుత్బుల్లాపూర్ మే 14( లోకల్ గైడ్ ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ ప్రభుత్వ బీసీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారుగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు వి. హనుమంతరావుఅధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంలో పలువురు సీనియర్ నాయకులు మరియు ప్రజాప్రతినిధులు వి. హనుమంతరావుకి హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లింగ్విస్టిక్ మైనారిటీ సెల్ చైర్మన్ రాజేష్ కుమార్ అగర్వాల్ మరియు అవినాష్ పాల్గొని వి. హనుమంతరావుకి తమ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి, ప్రజాసేవలో విజయవంతమైన పదవీకాలం కొనసాగాలని ఆకాంక్షించారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి.

- తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి.
- ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, పౌష్టిక ఆహారం.
- గ్రామ సర్పంచ్ డి.వై.చిన్న నర్సింహులు.
- పెద్దేముల్ గ్రామంలో ఘనంగా బడి బాట ర్యాలీ.




ప్రజా వాయిస్/తాండూర్:ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తమ వంతు సహకారంగా ప్రజా ప్రతినిధులు మద్దతు తెలిపారు. అదేవిధంగా పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని పెద్దేముల్ గ్రామ సర్పంచ్ డివై చిన్న నరసింహులు పేర్కొన్నారు. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు,




విద్యార్థులు గ్రామ వీధుల్లో బడిబాట ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెంచాలని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ డి.వై. చిన్న నర్సిములు మాట్లాడుతూ.... విద్యతోనే సమాజంలో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి గ్రామపంచాయతీ తరఫున ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం ఉపసర్పంచ్ డి.వై. ప్రసాద్ మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెంచేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. బడి బయట ఉన్న పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్పించేందుకు గ్రామస్థులు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని గెజిట్ ప్రధానోపాధ్యాయురాలు సునీత సూచించారు.విద్యార్థుల సమగ్ర వికాసానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పాఠశాలలో మౌలిక వసతుల అభివృద్ధికి అందరి సహకారంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ విద్యా కమిటీ సభ్యులు, గ్రామ కార్యదర్శి, గ్రామస్థులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న సిద్దాపూర్ సర్పంచ్ బాసు నాయక్

సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తా బాసు నాయక్

పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లారం శేఖర్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్)కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామంలో ఫాతిమా మబూత్ దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తవడంతో గురువారం రోజు గృహప్రవేశం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సిద్దాపూర్ సర్పంచ్ విస్లావత్ బాసు నాయక్ గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం బాసు నాయక్ మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాసు నాయక్ తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లారం శేఖర్ రెడ్డి వార్డు సభ్యులు మరియు పంచాయతీ కార్యదర్శి, మండల మహిళా అధ్యక్షురాలు మిస్రుత్ బేగం తదితరులు పాల్గొన్నారు.

# భక్తులందరికీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి

ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

లింగందాన గ్రామంలో పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట

పూజా కార్యక్రమంలో పాల్గొన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్)కేశంపేట మండలం లింగందాన గ్రామం పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి కృపతో ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొని ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని, భక్తులందరికీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మరియు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్,లింగం దాన సర్పంచ్ నాగిలా వెంకటేష్ ఉపసర్పంచ్ లావణ్య తిరుపతి రెడ్డ,పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి,పోల్గంగుట్ట సర్పంచ్ భాస్కర్ నాయక్,లేమామిడి సర్పంచ్ సులోచన శ్రీనివాస్,సుందరపూర్ సర్పంచ్ భారతి రవి నాయక్,మహాదేవ్ పూర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచులు శేఖర్ పంతులు,యారం శేఖర్ రెడ్డి,కృష్ణయ్య,సీనియర్ నాయకులు గోగు వెంకట్ నారాయణ్ రెడ్డి,మాజీ ఎంపిటిసి రాంచందర్,ఉపసర్పంచులు యారం రామ్ రెడ్డి,ప్రమోద్ రెడ్డి,మాజీ ఉపసర్పంచులు మన్మధ రెడ్డి,రామ్ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు భైర్కాన్ పల్లి సర్పంచ్ తనయుడు శివ యాదవ్,నాగ రాజు,పల్లాటి క్రిష్ణ,శేరి శ్రీనివాస్ రెడ్డి,మురళి తదితరులు పాల్గొన్నారు.

# బండి భగీరథ్ తప్పు చేయకపోతే విచారణకు ఎందుకు హాజరు కావడం లేదు...?



వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి... వెల్లడి

హనుమకొండ జిల్లా ప్రతినిధి,మే14(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ బాలసముద్రంలోని క్యాంపు కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి పవిత్రమైన దేవుళ్ల పేర్లు, మత భావోద్వేగాలను ఉపయోగించడం అత్యంత దురదృష్టకరమని మండిపడ్డారు. చట్టం ముందు అందరూ సమానమేనని, సామాన్యులకు ఒక న్యాయం -కేంద్ర మంత్రుల కుటుంబాలకు మరో న్యాయం అన్న పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం సహించదని స్పష్టం చేశారు.బండి భగీరథ్ తప్పు చేయకపోతే విచారణకు ఎందుకు హాజరు కావడం లేదని ప్రశ్నించిన ఎమ్మెల్యే నాయిని, తప్పులను కప్పిపుచ్చుకోవడానికి వెనుకబడిన వర్గాల పేరును తెరపైకి తీసుకురావడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని విమర్శించారు. భారతీయ జనతా పార్టీ నాయకులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ప్రజల దృష్టిని అసలు అంశాల నుంచి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.అభివృద్ధిలో పూర్తిగా విఫలమైన భారతీయ జనతా పార్టీ, మతాలు-కులాలు- ప్రాంతాల పేరుతో రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని ఎమ్మెల్యే నాయిని విమర్శించారు. దేశం నుంచి తెలంగాణ రాష్ట్రం వరకు చేసిన అభివృద్ధిని చూపించి ఓట్లు అడగాలని, ప్రజలను మభ్యపెట్టే రాజకీయాలకు స్వస్తి పలకాలన్నారు. తెలంగాణకు చెందిన భారతీయ జనతా పార్టీ ఎనిమిది మంది లోక్‌సభ సభ్యులు ఈ అంశంపై నోరు మెదపకపోవడం వెనుక పార్టీ వైఖరి ఏమిటో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.తప్పు చేసి “జై శ్రీరామ్” అంటే మాఫీ లభించే పరిస్థితిని భారతీయ జనతా పార్టీ తీసుకొచ్చిందని తీవ్ర వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే నాయిని, రాజకీయ స్వలాభాల కోసం దేవుళ్లను అడ్డుపెట్టుకుని వ్యవహరించడం హిందూ ధర్మానికే అవమానమన్నారు. తాము ప్రతిరోజూ రామనామ స్మరణతో రోజును ప్రారంభిస్తామని, కానీ రాజకీయ ప్రయోజనాల కోసం ఏనాడూ దేవుడి పేరును ఉపయోగించలేదని స్పష్టం చేశారు.భారతీయ జనతా పార్టీకి నిజంగా దేవుళ్లపై చిత్తశుద్ధి ఉంటే తెలంగాణలోని ఆలయాలకు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధుల వివరాలను వెల్లడించాలని ఎమ్మెల్యే నాయిని సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో భద్రాచలం టెంపుల్ , బాసర టెంపుల్ , వేములవాడ టెంపుల్ , సమ్మక్క సారాలమ్మ జాతర వంటి పుణ్యక్షేత్రాల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని గుర్తు చేశారు.గత పదేళ్లలో కలిసి పాలించిన భారతీయ జనతా పార్టీ- భారత రాష్ట్ర సమితి పార్టీలు తెలంగాణలో ఒక్క ఆలయాన్ని కూడా సమగ్రంగా అభివృద్ధి చేయలేదని విమర్శించిన ఎమ్మెల్యే నాయిని, యాదాద్రి టెంపుల్ అభివృద్ధి పేరుతో జరిగిన భూ వ్యవహారాలు తెలంగాణ ప్రజలకు బాగా తెలుసన్నారు. అభివృద్ధి చేయకుండా మత రాజకీయాలతో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేక భారతీయ జనతా పార్టీ నాయకులు అనవసర వివాదాలను సృష్టిస్తున్నారని ఎమ్మెల్యే నాయిని ఆరోపించారు. గడిచిన పదేళ్లలో గుడులు, మసీదులు, చర్చిల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎంత నిధులు కేటాయించిందో ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల మన్ననలు పొందాలంటే అభివృద్ధితో ముందుకు రావాలని, మత విద్వేషాలతో రాజకీయాలు చేయడం మానుకోవాలని భారతీయ జనతా పార్టీ నాయకులకు సూచించారు.

# కేంద్రం ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

నారాయణపేట జిల్లా అధికారులకు

ఎంపీ డీ కే అరుణ దిశా నిర్దేశం.

**క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా**



నారాయణపేట మే 14:(లోకల్ గైడ్ తెలంగాణ)కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని, అర్హులందరికీ ఆయా పథకాలను లబ్ధి చేకూర్చాలని పాలమూరు ఎంపీ, దిశ కమిటీ చైర్ పర్సన్ డీ కే అరుణ అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి,సమన్వయ మరియు పర్య వేక్షణ కమిటీ (దిశ) మూడవ సమావేశం పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డీ.కే. అరుణ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక, మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సదా శివారెడ్డి పాల్గొన్నారు. సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా నిధులతో,కేంద్ర ప్రభుత్వ నిధులతో వివిధ శాఖల ద్వారా అమలు జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాల గురించి సమావేశంలో సమీక్షించారు. మొత్తం 45 ప్రభుత్వ శాఖల పరిధిలో కేంద్ర ,రాష్ట్ర నిధులతో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఎంపీ డీకే అరుణ అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో అమలు అవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను రాజకీయాలకు అతీతంగా క్షేత్ర స్థాయిలో సక్రమంగా, పారదర్శకంగా అమలు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో లోటు పాట్లు ఉంటే సరి చేసుకుని పూర్తి స్థాయిలో అమలు జరిగి ప్రజలకు ఉపయోగపడేలా సమావేశంలో సమీక్షించి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయాలని,జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని అధికారులకు ఆమె సూచించారు. కేంద్రం ప్రభుత్వ నిధులు,రాష్ట్ర వాటా నిధులతో అమలు చేస్తున్న కేంద్ర పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా సంబంధిత శాఖల అధికారులు బాధ్యత వహించాలని అన్నారు. జిల్లా అభివృద్ధి సమన్వయ,పర్యవేక్షణ కమిటీ సమావేశం మూడు నెలల కొక సారి నిర్వహించి కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వం వాటా నిధులతో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు సమీక్షించి విజయవంతంగా అమలు చేసి ప్రజలకు లబ్ధి చేకూరేలా సమావేశంలో చర్చించి సంబంధిత శాఖల ద్వారా పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. పథకాలు,కార్యక్రమాల అమలులో లోపాలు ఉంటే సవరించుకొని ఎవరికి చేరాలో వారికి లబ్ధి జరిగినప్పుడు లక్ష్యం నెరవేరుతుందన్నారు.సమావేశం లో గత సమావేశంలో చర్చించిన అంశాలపై ఆయా శాఖలు తీసుకున్న చర్యా నివేదిక పై చర్చించారు. సమావేశంలో జిల్లా పంచాయతీ,,వైద్య ఆరోగ్య శాఖ, వ్యవసాయ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, విద్యుత్ శాఖ, గృహ నిర్మాణ,పంచాయతీ రాజ్,విద్యా శాఖ, డీ డబ్ల్యు ఓ, ఎస్సీ అభివృద్ధి, ఆర్ డబ్లు ఎస్, పౌర సరఫరాల శాఖ, నాబార్డు, మైనింగ్ శాఖ, పశు సంవర్ధక, మత్స్యశాఖ, భూగర్భ జల వనరుల శాఖ, జిల్లా మార్కెటింగ్, చీఫ్ ప్లానింగ్, ఉద్యాన శాఖ, ఇరిగేషన్, కార్మిక శాఖ, నేషనల్ హైవే,ఆర్‌డబి, తంతి తపాల( పోస్టల్), జిల్లా పరిషత్, ఎల్ డి ఎం, డీ ఎఫ్.ఓ, డీ వై ఎస్.వో, ప్రజా ఆరోగ్య శాఖ, మున్సిపాలిటీ లు, మిషన్ భగీరథ, చేనేత జౌళి శాఖ ద్వారా చేపట్టిన కార్యక్రమాలపై సుదీర్ఘంగా సమీక్షించారు.తొలుత జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి జిల్లాలో 272 గ్రామ పంచాయతీలకు గాను 201 గ్రామాల్లో సొంత పంచాయతీ కార్యాలయ భవనాలున్నాయని, మిగతా 71 పంచాయతీలకు సొంత భవనాలు లేవని తెలిపారు. స్పందించిన ఎంపీ అరుణ ఇప్పటికీ సొంత పంచాయతీ కార్యాలయ భవనాలు లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. గతంలో చాలా మంది సర్పంచులు చేసిన పనులకు నేటికి బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారని ఆమె తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయ చంద్రమోహన్ మాట్లాడుతూ.. ఆయుష్ మాన్ భారత్ కింద జిల్లాలో ఇప్పటివరకు 2533 మంది వివిధ శాస్త్రచికిత్సలు పాటు చేసుకుని 5 నుంచి 10 లక్షల లోపు లబ్ధి పొందారని చెప్పారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లో వైద్యులు ఉన్నారా లేదా అని ఎంపీ ఆరా తీశారు. వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలను జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ పీఎం కిసాన్ యోజన పథకం లబ్ధినీ, ఎరువుల సబ్సిడీ ద్వారా ఇప్పటివరకు కేంద్రం 207 కోట్ల ను చెల్లిందని చెప్పారు. సాయిల్ హెల్త్ కార్డ్ లు శాంపిల్స్ తీసి రైతులకు కార్డులు పంపిణీచేస్తున్నట్లు వివరించారు. ఎంపీ.డి. కె అరుణ స్పందిస్తూవ్యవసాయ యాంత్రీకరణ పథకం లో వచ్చిన దరఖాస్తులు నుండి లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా పెద్ద రైతుల కు కాకుండా చిన్న సన్న కారు రైతులకు ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద 134 దరఖాస్తులు వచ్చినట్టు విద్యుత్ శాఖ ఎస్.ఈ. నవీన్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో కేంద్రం వాటా గురించి తెలిపిన ఎంపీ అరుణ ఇండ్ల మంజూరి నీ పార్టీలకు అతీతంగా చేయాలని హౌసింగ్ పీడీ శంకర్ నాయక్ ను ఆదేశించారు. జిల్లాలో 19 పీఎం శ్రీ స్కూళ్లు ఉన్నాయని, కేంద్రం నుంచి మంజూరైన నిధులను విద్యా శాఖ 90 శాతం వినియోగించుకున్నట్లు విద్యా శాఖ అధికారి గోవింద రాజులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఏ శాఖకు నిధులు మంజూరైనా.. ఎలాంటి అభివృధి కార్యక్రమాల శంకుస్థాపన/ ప్రారంభోత్సవాలు ఉన్నా ఖచ్చితంగా తన సమయం తీసుకుని చేయాలని ఎంపీ అరుణ ఆదేశించారు. ధన్వాడ లో డిగ్రీ కళాశాల భూమిపూజ ఎవరిని అడిగి చేశారని ఎంపీ సంబంధిత అధికారులను ప్రశ్నించారు. అసలు డిగ్రీ కళాశాల నిర్మించాల్సిన స్థలం ఆక్రమణ కు గురైందని, తక్కువ స్థలంలో కళాశాల కట్టాలని చూస్తున్నారనే ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఒకరిద్దరి సంతోషం కోసం కాలేజీ కట్టడం తప్పు అని ఆమె హితవు పలికారు. మహిళా శిశు వికలాంగుల వయో వృద్ధుల శాఖలో మొత్తం మూడు నారాయణపేట, మక్తల్, మద్దూరు ప్రాజెక్టుల పరిధిలో 704 అంగన్ వాడీ కేంద్రాలున్నాయని, వాటిలో 132 కేంద్రాలకు సొంత భవనాలున్నాయని, 273 వివిధ ప్రభుత్వ భవనాలలో కొనసాగుతుండగా, మిగతా 299 అంగన్ వాడీ కేంద్రాలు అద్దె భవనాలలో కొనసాగుతున్నాయని ఐ సీ డి ఎస్ సూపర్ వైజర్ తెలిపారు. జిల్లాలో ఎన్ని అంగన్ వాడీ టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఎంపీ ప్రశ్నించగా 33 అంగన్ వాడీ టీచర్ పోస్టులు, 203 ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయని సూపర్ వైజర్ తెలిపారు. ఇక మిషన్ భగీరథ పథకం ద్వారా జిల్లాలోని అన్ని గ్రామాలకు తాగునీటి సరఫరా జరుగుతుందా లేదా? వేసవిలో ఎక్కడైనా సమస్య ఏర్పడితే వెంటనే పరిష్కరించాలని ఎంపీ మిషన్ భగీరథ ఈ.ఈ నీ ఆదేశించారు. ఉజ్వల పథకం కింద కొత్తగా ఎవరైనా గ్యాస్ సిలిండర్ కోసం దరఖాస్తు చేసుకున్నారా అని సివిల్ సప్లై అధికారి బాల్ రాజ్ ను ప్రశ్నించిన ఎంపీ 300 గ్యాస్ సబ్సిడీ అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అయితే కేంద్రం ప్రభుత్వం ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నా... రేషన్ దుకాణాల్లో మాత్రం కేవలం సీఎం రేవంత్ రెడ్డి ఫోటో మాత్రమే పెడుతున్నారు!.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పోటో ఎందుకు పెట్టడం లేదని సివిల్ సప్లై అధికారినీ ఎంపీ అరుణ నిలదీశారు. రేషన్ బియ్యం లో కేంద్రం వాటా లేదా అని ప్రశ్నించారు. ఇకపై రేషన్ దుకాణాల్లో సీఎం ఫోటో తో పాటు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫోటో ఉండాల్సిందేనని ఎంపీ తేల్చి చెప్పారు. జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు నిరుద్యోగ యువత చిన్న చిన్న పరిశ్రమల ఏర్పాటు కు అవకాశం కల్పించాలన్నారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు అవశ్యకత ను వివరించారు. పశు సంవర్ధక శాఖ లో ఎన్ ఏ ఐ పి, గాలికుంటూ వ్యాధి టీకాల 8వ విడత కొనసాగుతోందని ఆ శాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ - నామ్ మార్కెట్ వల్ల మార్కెట్ యార్డులో వ్యాపారుల మధ్య పోటీ పెరిగి ధరలు బాగా వస్తున్నాయని డీ ఎం వో బాలామణి చెప్పారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ తోటల సాగు గురించి అధికారి సాయిబాబా తెలుపుతూ.. ఈ సారి 2 వేల ఎకరాల సాగు లక్ష్యాన్ని చేరుకుంటాం అన్నారు. జిల్లా లో 10 వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేస్తే జిల్లాలోనే మిల్లు ఏర్పాటుకు అవకాశం వస్తుందన్నారు. కోటకొండ - కోయిల కొండ మధ్యలో రోడ్డు పనులు ఎందుకు నిలిచిపోయాయని, జిల్లాలో ఎన్.హెచ్. విస్తరణ కు ఏమైనా ప్రతిపాదన లు ఉన్నాయా అని ఎంపీ అధికారులను ప్రశ్నించారు. బ్యాంకర్లు రైతులకు సకాలంలో రుణాలు ఇవ్వాలని, మిగతా టార్గెట్ లను పూర్తి చేయాలని ఎల్.డి ఎం కు ఆమె సూచించారు. వన మహోత్సవశీలో నాటిన మొక్కలు పెరిగాయా ? మొక్కలను ఎక్కడ నాటారని ఎంపీ ప్రశ్నించగా అటవీ శాఖ ఆధ్వర్యంలో నాటడం జరిగిందని అధికారి జవాబు ఇచ్చారు. ఉట్కూర్, మక్తల్ ప్రాంతాల్లో పంట పొలాల్లో జింకల సంచారం అధికంగా ఉందని సమస్య కు వీలైనంత త్వరగా పరిష్కారం చూపాలని ఆమె సూచించారు. జిల్లాలో చేనేత సహకార సంఘాల ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారని ఎంపీ ప్రశ్నించగా.. ఓటరు జాబితా తయారు చేస్తున్నామని సహకార సంఘాల ఎన్నికలు త్వరలోనే నిర్వహించే ఏర్పాట్లు జరుగుతున్నాయని చేనేత జౌళి శాఖ అధికారి బాబు తెలిపారు. జిల్లా కేంద్ర మున్సిపాలిటీ లో 27.66 కోట్లతో చేపట్టిన వాటర్ ట్యాంకుల నిర్మాణం ఎంతవరకు వచ్చిందని ఎంపీ అరుణ ప్రజా ఆరోగ్య శాఖ అధికారి నీ ప్రశ్నించారు. జిల్లా కేంద్రం లోని ఎర్రగుట్ట, టీవీ టవర్ వద్ద 10 లక్షల లీటర్ల సామర్థ్యం గల రెండు పెద్ద వాటర్ ట్యాంకుల నిర్మాణాలు ప్రారంభం అయ్యాయని, అలాగే 5 లక్షల లీటర్ల ట్యాంకు నిర్మాణం ప్రారంభం అవుతోందని అధికారి వివరించారు. చివరగా జిల్లా కలెక్టర్ సీహెచ్. ప్రియాంక మాట్లాడుతూ...దిశ సమావేశంలో శాఖల వారీగా చర్చించిన అంశాలపై సంబంధిత శాఖల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని,ఆయా శాఖలు అమలు చేస్తున్న కార్యక్రమాలు లక్ష్యం మేరకు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయా శాఖలు చేపట్టే పనులు ప్రారంభించినప్పుడు ప్రోటోకాల్ తప్పక పాటించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో దిశ కమిటీ సభ్యులు , అన్ని శాఖల జిల్లా అధికారులు, ఎస్. ఈ లు, డీ. ఈ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# లక్డీకాపూల్‌లో గ్లెనీగిల్స్ హాస్పిటల్స్ అధునాతన లేబర్ సూట్ ప్రారంభం..




### ప్రసూతి మరియు గైనకాలజీ విభాగం మరింత బలోపేతం

కుత్బుల్లాపూర్ మే 14 (లోకల్ గైడ్ ప్రతినిధి)లక్డీకాపూల్ లోని గ్లెనీగిల్స్ హాస్పిటల్స్ (ఫోర్టిస్ నెట్‌వర్క్ హాస్పిటల్), తమ ప్రసూతి మరియు గైనకాలజీ ( ఓ బి జ) విభాగాన్ని అన్ని వసతులతో మరింత బలోపేతం చేస్తున్నట్లు ప్రకటించింది. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన అధునాతన లేబర్ సూట్‌ను నేడు ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఆర్గనైజేషన్ అండ్ హోం గార్డ్స్ డైరెక్టర్ జనరల్, హెచ్‌ఎఫ్‌ఏసీ ( హెచ్‌ఎఫ్ ఏసి) డైరెక్టర్ జనరల్ మరియు స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డీజీగా బాధ్యతలు నిర్వహిస్తున్న స్వాతి లక్రా ( ఐపీఎస్) ఈ నూతన సౌకర్యాన్ని ప్రారంభించారు.ఈ ప్రారంభంతో గ్లెనీగిల్స్ హాస్పిటల్స్( గ్లెనీగల్స్ హాస్పిటల్స్) మహిళల ఆరోగ్య సంరక్షణలో అన్ని రకాల సేవలను అందించే పూర్తిస్థాయి కేంద్రంగా తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంది. ఇక్కడ ప్రసూతి, గైనకాలజీ, హై-రిస్క్ ప్రెగ్నెన్సీ మేనేజ్‌మెంట్, నవజాత శిశు సంరక్షణ (నియోనాటల్ కేర్) మరియు అధునాతన శస్త్రచికిత్సల వరకు అన్ని రకాల సేవలు అందుబాటులో ఉంటాయి. ఈ సమగ్ర ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో కొత్తగా చేరిన అధునాతన లేబర్ సూట్, ప్రసవ సమయంలో అత్యున్నత స్థాయి క్లినికల్ భద్రతను నిర్ధారించడమే కాకుండా గర్భిణీలకు ఒక మెరుగైన అనుభవాన్ని అందిస్తుంది.కొత్తగా ప్రారంభించిన ఈ సూట్‌లో ఆధునిక లేబర్, డెలివరీ, రికవరీ ( ఎల్ డి ఆర్) గదులు, అధునాతన ఫీటల్ మానిటరింగ్ సిస్టమ్స్ (పిండం ఆరోగ్యాన్ని పర్యవేక్షించే వ్యవస్థలు), నొప్పులు లేని ప్రసవం ( పెయిన్ లెస్ డెలివరీ ) కోసం ప్రత్యేక సదుపాయాలు మరియు 24 గంటల పాటు అందుబాటులో ఉండే ప్రసూతి మరియు నవజాత శిశు సంరక్షణ సేవలు ఉన్నాయి. దీంతో పాటు నెలలు నిండకుండా పుట్టిన పిల్లలు మరియు ప్రమాదకర స్థితిలో ఉన్న శిశువుల కోసం ప్రత్యేక నియోనాటల్ ఇంక్యుబేషన్ రూమ్‌ను కూడా ఏర్పాటు చేశారు. ఇన్ఫెక్షన్ సోకకుండా కఠినమైన నిబంధనలు పాటిస్తూనే, అత్యవసర చికిత్స కోసం తక్షణ ఏర్పాట్లు ఇక్కడ ఉన్నాయి. వైద్యపరమైన నైపుణ్యంతో పాటు కుటుంబ సభ్యులకు సౌకర్యవంతంగా ఉండేలా ఈ కేంద్రాన్ని తీర్చిదిద్దారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఆర్గనైజేషన్ అండ్ హోం గార్డ్స్ డైరెక్టర్ జనరల్, హెచ్‌ఎఫ్‌ఏసీ ( హెచ్ ఎఫ్ ఎ సి) డైరెక్టర్ జనరల్ మరియు స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డీజీ స్వాతి లక్రా (ఐపీఎస్) మాట్లాడుతూ.. "ఈ కొత్త ప్రసూతి మరియు గైనకాలజీ విభాగం నా హృదయానికి ఎంతో దగ్గరైంది, ఎందుకంటే ఇది మన సమాజంలోని అత్యంత సున్నితమైన వర్గాలైన మహిళలు మరియు పిల్లలకు ఎంతో కరుణతో, నిజాయితీతో సేవలు అందిస్తుంది. వైద్యులు అందించే భరోసా మరియు ప్రాణాలను రక్షించే సంరక్షణను వ్యక్తిగతంగా అనుభూతి చెందిన వ్యక్తిగా నేను ఒక రోగికి అత్యంత ఆందోళనకరమైన క్షణాలలో తోడుగా నిలిచి ప్రాణం పోసే మీరు దేవుడితో సమానమని నేను బలంగా విశ్వసిస్తున్నాను. బలమైన నైతిక విలువలు, నిజాయితీతో కూడిన వైద్య నిర్ణయాలు మరియు అనవసరమైన జోక్యం లేకుండా చికిత్స అందించాలనే నిబద్ధతతో, ఈ విభాగం లెక్కలేనన్ని కుటుంబాలకు, ముఖ్యంగా నాణ్యమైన వైద్యం అందుబాటులో లేని మారుమూల ప్రాంతాల వారికి ఎంతో మేలు చేస్తుందని నేను విశ్వసిస్తున్నాను." అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్లెనీగిల్స్ హాస్పిటల్స్ హైదరాబాద్, బెంగళూరు, క్లస్టర్ సీఈఓ, భరత్ రెడ్డి ఆర్ వై మాట్లాడుతూ.. "గ్లెనీగిల్స్ హాస్పిటల్స్‌లో సమగ్ర, ప్రత్యేక వైద్య సేవలను అందించే అత్యున్నత కేంద్రాలను నిర్మించడమే మా లక్ష్యం. మా ప్రసూతి మరియు గైనకాలజీ విభాగాన్ని బలోపేతం చేయడం అనేది మహిళల ఆరోగ్య సంరక్షణ కోసం పూర్తిస్థాయి సేవలను అందించాలనే మా నిబద్ధతకు నిదర్శనం. దీనికోసం అధునాతన మౌలిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్యులు, రోగుల అవసరాలకు ప్రాధాన్యతనిచ్చే చికిత్సా విధానాలను మేము అందుబాటులోకి తెచ్చాం" అని పేర్కొన్నారు.గ్లెనీగిల్స్ హాస్పిటల్స్, లక్డీకాపూల్, సీఓఓ భరత్ ఎం మాట్లాడుతూ.. "ఒక పటిష్టమైన, విశ్వసనీయమైన ప్రసూతి, గైనకాలజీ విభాగాన్ని నిర్మించాలనే మా ప్రయాణంలో ఈ అధునాతన లేబర్ సూట్ ప్రారంభం అనేది ఒక ముఖ్యమైన మైలురాయి. ఆధునిక వసతులు, సమన్వయంతో కూడిన వైద్య సేవలతో మహిళలకు, వారి కుటుంబాలకు సురక్షితమైన, వ్యక్తిగతీకరించిన, భరోసానిచ్చే వాతావరణాన్ని అందించడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు.గ్లెనీగిల్స్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ అబ్‌స్టేట్రిషియన్, గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రీలక్ష్మి బి మాట్లాడుతూ.. "బలోపేతం చేసిన ఈ ప్రసూతి, గైనకాలజీ విభాగం సాధారణ ప్రసవాల నుండి సంక్లిష్టమైన హై-రిస్క్ కేసుల వరకు మహిళల ఆరోగ్యానికి సంబంధించిన అన్ని రకాల అవసరాలను తీర్చడానికి సిద్ధంగా ఉంది. ఈ అధునాతన లేబర్ సూట్ అందుబాటులోకి రావడం వల్ల సురక్షితమైన, సమర్థవంతమైన, సాక్ష్యాధారిత ( ఎవిడెన్స్ బేస్డ్) వైద్య సంరక్షణను అందించే మా సామర్థ్యం మరింత మెరుగుపడింది" అని పేర్కొన్నారు.గ్లెనీగిల్స్ హాస్పిటల్స్ లక్డీకాపూల్ కన్సల్టెంట్ గైనకాలజిస్ట్ మరియు అబ్స్టెట్రిషియన్ డాక్టర్ వై. దివిషా రెడ్డి మాట్లాడుతూ.. "ఆధునిక ప్రసూతి సంరక్షణ అనేది కేవలం వైద్య ఫలితాలకే పరిమితం కాదు. గర్భం దాల్చినప్పటి నుండి ప్రసవం వరకు సాగే ఈ ప్రయాణమంతా మహిళలకు సౌకర్యం, గౌరవం మరియు ఆత్మవిశ్వాసాన్ని అందించడం కూడా ఇందులో కీలకం. ఈ నూతన సౌకర్యం ద్వారా మేము అద్భుతమైన వైద్య సేవలతో పాటు తల్లులకు మరియు వారి కుటుంబ సభ్యులకు ఒక సానుకూలమైన ప్రసవ అనుభవాన్ని కలిగించే వాతావరణాన్ని సృష్టిస్తున్నాము" అని తెలిపారు.హైదరాబాద్‌లో మహిళలకు అవసరమైన అన్ని రకాల నాణ్యమైన వైద్య సేవలను ఒకే చోట అందించడం ద్వారా వారి ఆరోగ్య సంరక్షణను మరింత మెరుగుపరచాలనే గ్లెనీగిల్స్ హాస్పిటల్స్ నిబద్ధతను ఈ కార్యక్రమం చాటిచెబుతోంది. ఇది సమగ్రమైన ప్రసూతి మరియు గైనకాలజీ చికిత్సకు అత్యంత విశ్వసనీయ కేంద్రంగా ఆసుపత్రికి ఉన్న పేరును మరింత బలోపేతం చేస్తోంది.

## షాద్ నగర్ లో వివిఐటి జెఈఈ అకాడమీ,మరియు జూనియర్ కాలేజ్ ప్రారంభోత్సవం

ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మరియు ప్రజాప్రతినిధులు






( లోకల్ గైడ్ షాద్ నగర్)విద్యార్థుల పూర్తి సామర్థ్యాన్ని గుర్తించి,వారిలోని ప్రతిభను వెలికితీసి,నైపుణ్యాలను మరింత అభివృద్ధి చేసుకునేందుకు మరియు విస్తృత అవకాశాలు కల్పించడానికి షాద్ నగర్ పట్టణంలోని మహబూబ్నగర్ రోడ్ లో ఏర్పాటుచేసిన అకాడమీ,మరియు జూనియర్ కాలేజ్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని చేరాలంటే సరైన శిక్షణ అవసరమని అలాంటి శిక్షణ ఇవ్వడానికి ఏర్పాటు చేసిన యాజమాన్యానికి మరొకసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అకాడమీ యాజమాన్యం,షాద్ నగర్ పట్టణ కౌన్సిలర్లు బిఎస్ సుధీర్,గౌస్ జానీ,అనిత రఘునాథ్ యాదవ్,రిపోర్టర్ చందు,మాజీ జెడ్పిటిసి తనయుడు రామక్రిష్ణ, మహాదేవపూర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచులు బీఆర్ఎస్ నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్,గోపాల్ నాయక్, శేరి శ్రీనివాస్ రెడ్డి,దినేష్ సాగర్,అల్లాడ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రిపోర్టర్ శ్రీనివాస్ ను పరామర్శించిన టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు





( లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్ నగర్ టీవీ6 రిపోర్టర్ శ్రీనివాస్ కు పితృ యోగంపై టిడబ్ల్యుఎఫ్ రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు పరామర్శించారు. గురువారం వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం పూడూరు మండలం కుతుబుల్లాపూర్ (మల్కాపూర్) గ్రామానికి టీడబ్ల్యూఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజా పాషా కెపి, జిల్లా కార్యవర్గ సభ్యులు సున్నాల శ్రీశైలం, షాద్ నగర్ డివిజన్ అధ్యక్షుడు జే. రాఘవేందర్ గౌడ్ లు వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. శ్రీనివాస్ తండ్రి బందెయ్య మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బందయ్య భౌతిక కాయానికి పూలమాలలు వేసి వారు ఘనంగా నివాళులు అర్పించారు. అనారోగ్యంతో మృతి చెందినట్లు శ్రీనివాస్ తెలిపారు. తన చేతుల్లోనే తండ్రి ప్రాణం పోవడం పట్ల కన్నీరు మున్నీరుగా శ్రీనివాస్ విలపించారు.

## శభాష్ వెంకన్న... -ఏఈ అత్యవసర సేవలకు అభినందనలు

-విద్యుత్ సమస్యలకు వెంటనే పరిష్కారం



కారేపల్లి, మహా:( లోకల్ గైడ్ విద్యుత్ సమస్యలకు వెంటనే పరిష్కారం చూపుతూ అత్యవసర సేవలను ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చొరవ చూపుతున్న విద్యుత్ శాఖ కారేపల్లి మండల ఏఈ వెంకన్న పలువురి అభినందనలు పొందుతున్నారు.. ప్రజాపాలన ప్రగతి ప్రణాళి క కార్యక్రమాల్లో భాగంగా ఇటీవల కారేపల్లి మండలంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ నిర్వహించిన సభల్లో కూడా విద్యుత్ సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండి సమస్యల పరిష్కారానికి ఏఈ చూపుతున్న చొరవ వినియోగదారులను సంతృప్తి పరచడమే కాకుండా ఎమ్మెల్యే కూడా అభినందనలు తెలిపిన సందర్భాలు ఉన్నాయి.. నెల రోజుల క్రితం అప్పా యిగూడెం పంచాయతీ పరిధిలోని వెంకట సాయి నగర్ లో ట్రాన్స్ఫార్మర్ సమస్య తలెత్తగా ఏఈ వెంకన్న స్పందించిన తీరు ఆ కాలనీవాసులను ఎంతగానో ఆకట్టుకుంది. రాత్రంతా పనిచేసి తెల్లవారుజాము వరకు ట్రాన్స్ఫార్మర్ బిగించిన తర్వాతనే ఇంటికి వెళ్లడం ఈ అధికారి అత్యవసర సేవలకు ఎంతటి ప్రాధాన్యతనిస్తున్నారో అర్థమవుతుంది. ఏఈ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యపై వెంటనే స్పందిస్తూ విషయాన్ని పై అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్తూ చేస్తున్న పనులు గత అధికారుల తీరు కంటే భిన్నంగానే కనిపిస్తున్నాయి. కారేపల్లి లోని శివాలయం వీధిలో మిడిల్ పోల్స్ లేక వైర్లు వేలాడబడి చాలా ఏళ్లుగా ఈ సమస్య ఆ ప్రాంతంలో ఇబ్బందిగానే ఉంది. గతంలో అనేకమార్లు గత అధికారులకు చెప్పినా చేస్తామని హామీలు ఇచ్చారు కానీ చేయలేకపోయారు. ఇక్కడి సమస్యను ఏఈ వెంకన్న దృష్టికి నాలుగు రోజుల క్రితం శివాలయం వీధివాసులు తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఏఈ ప్రమాదకరంగా ఉన్న పాత పోల్ ను తొలగించి దాని స్థానంలో కొత్త పోల్ వేయడంతో పాటు మరో మిడిల్ పోల్ కూడా గురువారం వేయించారు. ఈ పనులతో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న సమస్య కు పరిష్కారం లభించింది. మండలంలో ఇలాంటి ఎన్నో పెండింగ్ సమస్యలకు పరిష్కారం చూపుతూ విద్యుత్ శాఖ ఏ ఈ వెంకన్న శభాష్ అనిపించుకుంటున్నాడు.

## ఎంపీడీఓ భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలి.

ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్.

. భవన నిర్మాణ పనులను పర్యవేక్షించిన ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్.

నిర్మాణ పనులను పరిశీలించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాకారం చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు.



లోకల్ గైడ్, జిల్లేడు చౌదరి గూడెం. ఎంపీడీఓ భవన నిర్మాణ పనులను త్వరగా చేపట్టి ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా కృషి చేయాలని జిల్లేడు చౌదరిగూడ మండల ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ కాంట్రాక్టర్ కేకే కృష్ణను కోరారు. గురువారం ఎంపీడీ ఓ ప్రవీణ్ కుమార్ అలాగే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాకారం చంద్రశేఖర్ తో పాటు మాజీ ఎంపిటిసి సత్యనారాయణ రెడ్డి, తుంపల్లి సర్పంచ్ బి. రామచంద్రయ్య లు మండల కేంద్రంలోనీ రైతు వేదిక వద్ద నిర్మితమవుతున్న నూతన ఎంపీడీఓ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ కాంట్రాక్టర్ కేకే కృష్ణతో మాట్లాడుతూ భవన నిర్మాణ పనులను త్వరిగతిన చేపట్టాలని కోరారు. నిర్మాణ పనులను నాణ్యతగా ఉండేలా చూడాలన్నారు. మండలంలో ఎంపీడీఓ భవనం లేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని దాని దృష్టిలో ఉంచుకొని ఎంపీడీఓ భవన నిర్మాణ పనులను త్వరగా చేపట్టాలని కాంట్రాక్టర్ కేకే కృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జాకారం చంద్రశేఖర్,అలాగే మాజీ ఎంపిటిసి సత్యనారాయణ రెడ్డి, తుంపల్లి సర్పంచ్ రామచంద్రయ్య ,ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, దీప్తి సర్పంచ్ అజ్జు, వార్డు నెంబర్ ,కాంట్రాక్టర్ కేకే కృష్ణ పాల్గొన్నారు.

## ప్రజలకు రుచికరమైన నాణ్యమైన భోజనం అందించండి

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

చేగూర్ లో ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



( లోకల్ గైడ్ షాద్ నగర్)నందిగామ మండలం చేగూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన =రా ఫ్యామిలీ రెస్టారెంట్‌ను మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన, వ్యాపారం రోజురోజుకు అభివృద్ధి చెందుతూ మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని ఆకాంక్షించారు. ప్రజలకు రుచికరమైన ఆహారంతో పాటు ఉత్తమ సేవలు అందిస్తూ, స్థానికంగా ఆదర్శవంతమైన వ్యాపార సంస్థగా ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ విఠల్, సర్పంచ్ జెట్ట కుమార్, మాజీ సర్పంచ్ అశోక్, మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, నాయకులు యాదయ్య, శేఖర్, గుండాల శ్రీను, జనార్ధన్, భూపాల్ తదితరులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బస్తీలో గంజాయి, మాదకద్రవ్యాల నివారణపై చర్యలు తీసుకోవాలి

గంజాయి, మాదక ద్రవ్యాల వినయోగం వల్ల జరిగే దుష్పరిణామల పై పోలీసు శాఖ ఆధ్వర్యంలో కళా జాతర ద్వారా ప్రజలకు

అవగాహన కల్పించాలి -

కామన్ ప్లాట్ ఫార్మ్ స్వచ్ఛంద (ఎన్ జీ ఓ )



రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): బస్తీల్లో గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతుండటం చిన్నా, పెద్ద అనేతేడా లేకుండా ప్రజలు ఆయా చెడు అలవాట్లకు లోనవుతున్నారని, ఏ మాత్రం మానవ సమాజానికి మంచిది కాదని వీటి నివారణ కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'కళా జాతర' ద్వారా అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కామన్ ప్లాట్ ఫామ్ ఎన్ జీ ఓ ప్రధాన కార్యదర్శి క్రాంతి వర్మ హైదరాబాద్ పోలీస్ కమీషనర్ ను కోరారు. ఈ మేరకు గురువారం రాజేంద్రనగర్ జోన్ డీసీపీ కి వినతి పత్రాన్ని అందజేశారు. అత్తా పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఒక మరణ ఘటనపై ప్రాథమిక విచారణలో గంజాయి సరఫరా వ్యవహారంలో మృతుడు, నిందితుల మధ్య వివాదాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించి విషయాన్ని గుర్తు చేసినట్లు తెలిపారు. గంజాయి కోసం రూ.700 అడ్వాన్స్ తీసుకునీ సరుకు ఇవ్వకపోవడం, డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో గొడవలు తలెత్తి ఈ దారుణం జరిగినట్లు తేలిన విషయం విదితమేనన్నారు. ఇది కేవలం ఒక వ్యక్తిగత ఘటన కాదు. బస్తీల్లోని పిల్లలు, యువకులు మాదకద్రవ్యాలకు బానిసలవుతున్న దుస్థితికి నిదర్శనం.ప్రస్తుత పరిస్థితి:1. చాలా కుటుంబాల్లో చదువు లేకపోవడం, విద్యాబుద్ధులు, సరైన పెంపకం లోపించడం. శ్రీ 2. పరిసరాల ప్రభావం వల్ల గంజాయి, సిగరెట్ ,గుట్కా సేవించాలనే కోరిక పెరగడంతో అలవాటుగా మారుతున్న పరిస్థితి3. పిల్లలు ఆన్‌లైన్ వీడియోలు, చాటింగ్, వాట్సాప్ గ్రూపులు, ఫేస్‌బుక్ రీల్స్‌లో, ట్విటర్లో ఇన్‌స్టాగ్రామ్ లలో మాదకద్రవ్యాలను గ్లామరైజ్ చేసే కంటెంట్ చూస్తూ మానసికంగా తప్పుదారి పడుతున్నారు. 4. జీవితంపై పూర్తి అవగాహన లేకపోవడం, చదువు మానేసి మాదకద్రవ్యాలకు అలవాటు పడటం. 5. బస్తీల పక్కనే అంతర్జాతీయ, రాష్ట్ర స్థాయి కార్యాలయాలు ఉన్నాయి తల్లిదండ్రులు పనిచేస్తూ వారి పిల్లలు కూడా అదే పనులు చేస్తూ చదువుకి దూరమవుతున్నారు. 6. బస్తీల్లో బెల్ట్ షాపులు, కల్లు దుకాణాలు మరియు ఇతర అసాంఘిక కార్యక్రమాలతో మమేకమై బానిసలుగా మారిపోతున్నారు.

**మా విజ్ఞప్తి:**

1. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'కళా జాతర' కార్యక్రమం ద్వారా ప్రతి బస్తీలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. 2. ఆటపాట, డ్రామా, స్కిట్, పాటల ద్వారా మాదకద్రవ్యాల వల్ల కుటుంబాలకు జరిగే నష్టాన్ని ప్రత్యక్షంగా చూపించాలి.శిక్షతో పాటు సరైన దిశానిర్దేశం చేస్తేనే ఉండాలి. కళ ద్వారా మనసు తాకినప్పుడే మార్పు సాధ్యం.3. పోలీస్, ఎక్సైజ్, వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ కలిసి వచ్చి తల్లిదండ్రులు, పిల్లలకు వాస్తవ పరిస్థితిని వివరించాలి. 4. పాఠశాలలు మానేసిన పిల్లలను గుర్తించి కౌన్సెలింగ్, పునరావాసం కల్పించాలి. 5. బస్తీల పక్కనే ఉన్న కార్పొరేట్ కార్యాలయాలతో కార్యక్రమాల ద్వారా పిల్లల చదువు, స్కిల్ డెవలప్‌మెంట్‌కు అవకాశాలు కల్పించాలి. 6. పోలీస్ శాఖ బస్తీల్లో రాత్రి-పగలు నిరంతర గస్తీ నిర్వహిస్తూ, డిజిటల్ బోర్డులు, గోడ రాతల ద్వారా మాదకద్రవ్యాల నివారణపై శాశ్వత అవగాహన కల్పించాలి. బస్తీల్లో ఎమర్జెన్సీ హెల్ప్‌లైన్ నెంబర్లను ప్రముఖంగా ప్రదర్శించాలి. వారానికోసారి స్థానిక ప్రజలు, సంఘాలతో సమావేశాలు నిర్వహించాలి. మహిళా సంఘాలతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలి 7. ప్రతి దేవాలయం, చర్చి, మసీదులో వారానికి ఒక రోజు జరిగే ప్రత్యేక కార్యక్రమాల్లో పోలీస్ శాఖ ప్రతినిధులు పాల్గొని, కనీసం 10 నిమిషాల పాటు ప్రజలకు అవగాహన కల్పించాలి. ఉపన్యాసంలో మాదకద్రవ్యాల వల్ల భవిష్యత్తు ఎలా నాశనమవుతుంది, చీణూా ాాష్ 1985 ప్రకారం చట్టం ఎంత కఠినంగా ఉంది, అరెస్టు, జైలు శిక్ష, జీవితం ఎలా దెబ్బతింటుంది అనేది స్పష్టంగా వివరించాలి. అలాగే జరుగుతున్న ఘటనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోలీస్ సహాయం పొందే విధానాన్ని చెప్పాలి. సాయిబాబా గుడిలో గురువారం, మసీదులో శుక్రవారం నమాజ్ తర్వాత, చర్చిలో ఆదివారం ప్రార్థన అనంతరం ఇలాంటి ఉపన్యాసాలు ఇవ్వాలి. అందుకోసం ఈ దిశగా ప్రత్యేక డ్రైవ్ ప్రారంభించి, బస్తీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించా లన్నారు. ఇందుకు సంబందించిన ప్రతులను రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్, రంగారెడ్డి జిల్లా విద్యాధికారి, రంగారెడ్డి జిల్లా జిల్లా వైద్య ఆరోగ్య అధికారిలకు అందజేసినట్లు తెలిపారు.

## నూతన గోడౌన్ల నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

ఎఫ్ సీఐ, ఎస్ డబ్ల్యూసీ, నాబార్డ్, పరిశ్రమల శాఖ, తహసీల్దార్లు ఇతర శాఖల అధికారులతో సమీక్ష




రాజన్న సిరిసిల్ల జిల్లా, లోకల్ గైడ్ తెలంగాణ:జిల్లాలో నూతన గోడౌన్ల నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్ సీఐ), స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ (ఎస్ డబ్ల్యూసీ), నాబార్డ్, పరిశ్రమల శాఖ, ఎల్ డీ ఎం తహసీల్దార్లు, మార్క్ ఫెడ్, మార్కెటింగ్ శాఖ ఇతర శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఎఫ్ సీఐ, ఎస్ డబ్ల్యూసీ, మార్క్ ఫెడ్ తదితర శాఖల ఆధ్వర్యంలో పంట ఉత్పత్తుల నిల్వ కోసం గోడౌన్ల నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. స్థలాలు గుర్తించాలని, నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. త్వరితగతిన పనులు చేపట్టి అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. సమావేశంలో జిల్లా సహకార అధికారి రామకృష్ణ, మార్కెటింగ్ అధికారి ప్రకాశ్, మార్క్ ఫెడ్ అధికారి హబీబ్, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ నరసింహ, నాబార్డ్ డీడీఎం దిలీప్, పరిశ్రమల శాఖ అధికారి హనుమంతు, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున రావు, ఎస్ డబ్ల్యూసీ, ఎఫ్ సీ ఐ అధికారులు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## త్వరితగతిన ధాన్యం తరలించాలి
## కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల పరిశీలనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



రాజన్న సిరిసిల్ల జిల్లా, లోకల్ గైడ్ తెలంగాణ:కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని త్వరితగతిన తరలించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్, గంభీరావుపేట మండల కేంద్రం, మండలంలోని మల్లారెడ్డిపేట, ముస్తాఫానగర్ గ్రామంలోని కొనుగోలు కేంద్రాల్లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ గురువారం తనిఖీ చేశారు. లారీల కొరత లేకుండా వాహనాలను సమకూర్చాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లను ఆదేశించారు. అలాగే గంభీరావుపేట మండలం లింగన్నపేటలోని శ్రీ వెంకటేశ్వర ఇండస్ట్రీస్, లక్ష్మీనారాయణ ఇండస్ట్రీస్, కొత్తపల్లిలోని వాయుపుత్ర ఇండస్ట్రీస్ లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తనిఖీ చేసి.. ధాన్యం లారీలను వెంట వెంటనే అన్ లోడింగ్ చేయించాలని ఆదేశించారు. హమాలీల సంఖ్యను పెంచాలని సూచించారు. పరిశీలనలో గంభీరావుపేట తహసీల్దార్ మారుతి రెడ్డి, అధికారులు, కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సలహాదారు
## హనుమంతరావుకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు...



బెల్లంపల్లి (లోకల్ గైడ్)తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారునిగా బాధ్యతలు స్వీకరించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు కు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ గురువారం ఆయన కార్యాలయంలో కలిసి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆయనకు ఉన్న విశేష రాజకీయ అనుభవం,మార్గదర్శకత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి మరింత దోహదం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రజల సంక్షేమం,అభివృద్ధి దిశగా ఆయన సేవలు కొనసాగాలని ఆకాంక్షించారు.ఎమ్మెల్యే వెంట పట్టణ అధ్యక్షులు బండి ప్రభాకర్ యాదవ్,మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు,మహమ్మద్ ఈసా,ప్రదీప్ తదితరులు ఉన్నారు.

## బండి సంజయ్ మంత్రి పదవికి
## రాజీనామా చేయాలి : చెర్ప రవీందర్ డిమాండ్

బీజేపీ, బీఆర్ఎస్ నాయకులను చూసి వ

ుహిళలు భయపడుతున్నారు : సీతక్క యువసేన జిల్లా అధ్యక్షుడు



ములుగు జిల్లా, మేడారం : లోకల్ గైడ్ :కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని సీతక్క యువసేన జిల్లా అధ్యక్షుడు చెర్ప రవీందర్ డిమాండ్ చేశారు. మేడారంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, బండి సంజయ్ కుమారుడు బండి భగీరత్‌పై సోషల్ మీడియాలో వస్తున్న ఆరోపణల నేపథ్యంలో పూర్తి స్థాయి విచారణ జరిపి, నిజానిజాలు వెలుగులోకి తేవాలని కోరారు. తాడ్వాయి మండలంలో మహిళలు బీజేపీ, బీఆర్ఎస్ నాయకులను చూసి భయపడుతున్న పరిస్థితి ఏర్పడిందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచార ఘటనలకు పాల్పడుతున్న వారిలో రాజకీయ నాయకుల పేర్లు వినిపించడం ఆందోళనకరమని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పాలనలో మహిళలకు భద్రత లేకుండా పోయిందని ఆరోపించారు. మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై వెంటనే కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని చెర్ప రవీందర్ డిమాండ్ చేశారు.

# ఈ నెల 22వ తేదీన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సభ

నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలిపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష

రాజన్న సిరిసిల్ల జిల్లా, లోకల్ గైడ్ తెలంగాణ:




ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా ఈ నెల 22వ తేదీన శుక్రవారం జిల్లా స్థాయి సభ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ నెల 22 వ తేదీన శుక్రవారం జిల్లాస్థాయి సభ నిర్వహణపై వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం సమీక్షించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సభలో ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని సూచించారు. ఆరు గ్యారంటీలు. వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలతో కరపత్రం రూపొందించాలని, దానిని కార్యక్రమంలో అందజేయాలని తెలిపారు.లబ్ధిదారుల అభిప్రాయాలను అందరికీ వివరించాలని పేర్కొన్నారు. మంత్రి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత, రైతులు, వివిధ పథకాల లబ్ధిదారులను ఆహ్వానించాలని ఆదేశించారు. అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.సభలు తెలంగాణ రాష్ట్ర గీతం (జయ జయహే తెలంగాణ) స్వాగతోపన్యాసం, పరిచయం అలాగే సీఎం గారి సందేశం వినిపించాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్మాత్మక పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ.500 కే సబ్సిడీ గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న రకం వరికి బోనస్, చేయూత పెన్షన్లు, కళ్యాణలక్ష్మి / షాదీ ముబారక్, ఇందిరా మహిళా శక్తి బ్యాంక్ లింకేజీ, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల వివరాలు, సాధించిన విజయాలపై శాఖల ద్వారా సమాచారం ఇవ్వాలని, లబ్ధిదారుల పేర్లను చదవాలని, లబ్ధిదారుల అభిప్రాయాలు, అనుభవాలు చెప్పాలని తెలిపారు. ఇప్పటి దాకా అమలు చేస్తున్న వాటిపై చర్చించాలని, భవిష్యత్లో చేపట్టనున్న పనులపై తీర్మానాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ నెల 18 నుంచి పర్యాటక శాఖ, యువజన వారోత్సవాలుఈ నెల 18 వ తేదీ నుంచి 23వ తేదీ వరకు పర్యాటక శాఖ, యువజన వారోత్సవాలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 18 వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో 2 కే రన్ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ఈ నెల 21వ తేదీన షెడ్యూల్ ప్రకారం ప్లే అండ్ పార్టిసిపేట్ స్పోర్ట్స్ డే లో భాగంగా సమ్మర్ క్యాంప్ కార్యక్రమాలకు హాజరవుతున్న పిల్లలతో స్పోర్ట్స్ డే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ నెల 22 వ తేదీన పర్యాటక, ఆధ్యాత్మిక ప్రదేశాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, అదే రోజు జిల్లా స్థాయి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, 23 వ తేదీన మెగా జాబ్ మేళా చేపట్టాలని తెలిపారు. మిగతా కార్యక్రమాలు ప్రభుత్వ షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని ఆదేశించారు.సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి, ఉపాధి కల్పన అధికారి రాఘవేందర్, యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, పరిశ్రమల శాఖ అధికారులు హనుమంతు, భారతి, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురంలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క



ములుగు జిల్లా, కన్నాయిగూడెం : లోకల్ గైడ్ : కన్నాయిగూడెం మండలం లక్ష్మీపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దినసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. గృహ ప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి సీతక్క రిబ్బన్ కట్ చేసి భవనాన్ని ప్రారంభించి గ్రామస్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి గ్రామ పంచాయతీలు కీలకమని పేర్కొన్న మంత్రి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్ జీ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ అప్సర్ పాషా, మండల ఇంచార్జి జాడి రాంబాబు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దానవాయిపేటలో ఘనంగా 'ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట' కార్యక్రమం




చర్ల : లోకల్ గైడ్ :తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్ల మండలం ఆర్.కొత్తగూడెం దానవాయిపేట మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం 'ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాజు మాట్లాడుతూ, వేసవి సెలవుల అనంతరం బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించడమే 'బడి బాట' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు అందుబాటులో ఉన్నాయని, తల్లిదండ్రులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ సర్పంచ్ తుర్రం రవికుమార్ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి బిడ్డ తప్పనిసరిగా విద్యను అభ్యసించేలా చూడాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. విద్య ద్వారానే పిల్లల భవిష్యత్తు ఉజ్వలంగా మారుతుందని పేర్కొంటూ, పాఠశాల అభివృద్ధికి గ్రామ పంచాయతీ తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి గ్రామంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. 'విద్య మా హక్కు', 'మీ పిల్లలను మన పాఠశాలలో చేర్పించండి' వంటి నినాదాలతో ర్యాలీ కొనసాగింది. జూన్ 6 నుండి జూన్ 19 వరకు జరిగే ఈ కార్యక్రమంలో 1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో బోధన అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుర్రం రవికుమార్, వార్డు సభ్యురాలు కణితి రజని, ఉపాధ్యాయులు చింతకాయల హరిబాబు, రాజు, సుహాసిని, పీసా మొబలైజర్ రమేష్, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ సీఐ కి సన్మానం బిర్ఎస్ నాయకులు




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మే 14 (లోకల్ గైడ్ తెలంగాణ)సుల్తానాబాద్ మండల బిర్ ఎస్ నాయకులు సుల్తానాబాద్ సర్కిల్ కి నూతనము గా వచ్చిన సీఐ పి.రంజిత్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ పి.రంజిత్ రావు మాట్లాడుతూ సుల్తానాబాద్ మండల పట్టణ వ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణకు సహాయ సహకారాలు అందించాలని మండల టిఆర్ఎస్ నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో గర్రపల్లి పాక్ చైర్మన్ జూపల్లి సందీప్ రావు,మండల కన్వీనర్ బోయినీ రాజమల్లు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్ళపల్లి మనోజ్ గౌడ్,ఎస్ ఎంపీటీసీ సూర శ్యామ్, సుద్దాల సర్పంచ్ ఒజ్జ సంపత్ పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ మృతి నివాళులర్పించిన నాయకులు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మే 14 కారేపల్లి మండల పరిధిలోని విశ్వనాధపల్లి గ్రామానికి చెందిన గంగాధరణి రవీంద్ర చారి(38)వెన్నెముక సమస్యతో బాధపడుతూ హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో ఆపరేషన్ అనంతరం చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు.దీంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.రవీంద్ర చారి నిత్యం ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు.పేద కుటుంబానికి చెందిన రవీంద్ర చారి అకాల మృతితో ఆ కుటుంబం దిక్కు తోచని స్థితిలో ఉంది.ఆటో నడుపుకొని జీవించే పేద కుటుంబానికి చెందిన రవి మృతి వల్ల కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆటో యూనియన్ నేతలు కోరారు. రవీంద్ర చారి మృతి విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ముత్యాల వెంకట అప్పారావు, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర నేతలు వెంగళం నాగ బ్రహ్మచారి,తుమ్మోజు రామమూర్తి,ఆటో యూనియన్ నేతలు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.మృతుడు రవీంద్రచారికి భార్య సౌజన్య,కుమారుడు సాత్విక్ ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య
## ఊషన్నపల్లిలో ఘనంగా బడిబాట కార్యక్రమం



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మే 14 (లోకల్ గైడ్ తెలంగాణ)ఊషన్నపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య పాఠశాల పిల్లలకు నిర్మాణాత్మకంగా, నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అది ప్రభుత్వ పాఠశాలల్లోనే సాధ్యమవుతుందని ఊషన్నపల్లి ప్రభుత్వ ఆంగ్ల మాధ్యమ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అన్నారు.ఆయన ఊషన్నపల్లి గ్రామ వీధుల్లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల ప్రాముఖ్యతను, సౌకర్యాలను తెలియజేసే ఫ్లెక్సీ బ్యానర్ తో గ్రామ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. 'ప్రభుత్వ పాఠశాలలు ప్రగతికి సోపానాలు, ప్రభుత్వ పాఠశాలల్లో చదువు పిల్లల జీవితాల్లో నింపును వెలుగు' అంటూ గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య గ్రామంలోని హనుమాన్ దేవాలయం చావడి వద్ద గ్రామస్తులు, పిల్లల తల్లిదండ్రులను సమావేశపరిచారు. గ్రామంలోని బడి ఈడు పిల్లలందరినీ ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలకే పంపించాలని ఆయన కోరారు. ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలో పిల్లల కోసం మినరల్ వాటర్ ప్లాంట్, ఫ్రిడ్జ్, ఇంటరాక్టివ్ ప్యానల్ (స్మార్ట్ టీవీ), ప్రతి గదిలో గోడ గడియారాలు, అద్దాలు, ఏర్పాటు చేశామన్నారు. అతి త్వరలోనే కంప్యూటర్లు, సోలార్ విద్యుత్తుతో పాటు కొత్త తరగతి గదుల్లో ఏసీలు, డిస్క్ బెంచీలు ఏర్పాటు చేస్తామన్నారు. పిల్లలకు కావలసిన మౌలిక, భౌతిక సౌకర్యాలను కల్పించడమే కాకుండా వారికి ఉన్నత ప్రమాణాలతో ఉత్తమ విద్యను అందిస్తున్నామని, పాఠశాలకు వరుసగా రెండుసార్లు జిల్లా 'బెస్ట్ ఛాంపియన్ స్కూల్' అవార్డు రావడం దీనికి చక్కని నిదర్శనమన్నారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రాథమిక స్థాయి నుంచి పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్నామన్నారు. 2025-26 విద్యా సంవత్సరంలో ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్షలో 5గురు, గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షలో 7గురు, రాష్ట్రస్థాయి తెలుగు పద్యాల పోటీలో ఇద్దరు పిల్లలు అత్యంత ప్రతిభ కనబరిచి విజయం సాధించారన్నారు. పిల్లలకు ప్రతిరోజు పాలు, టిఫిన్ తో పాటు రుచి, శుచికరమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని, నూతనంగా 21 వస్తువులతో



కూడిన విద్యా సామగ్రి కిట్ ను ప్రతి పిల్లవానికి అందజేస్తామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలందరినీ ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనే చేర్పించాలని ఈర్ల సమ్మయ్య కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్యతో పాటు గంగారం హైస్కూల్ టీచర్ జి. రవి, ప్రీ ప్రైమరీ పాఠశాల టీచర్, ఆయాలు శ్రీవాణి, స్రవంతి, విద్యార్థినీ, విద్యార్థులు, పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు, పలువురు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\